జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 69 | హైదరాబాద్, మే 25 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఢిల్లీ ఆర్డినెన్స్‌పై పోరు : పవార్, ఉద్ధవ్ ఠాక్రేలతో కేజ్రీవాల్ భేటీ



న్యూఢిల్లీ : బ్యూరోక్రాట్ల బదిలీలు, పోస్టింగ్‌లపై పట్టు కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తన పోరాటాన్ని ఉధృతం చేశారు. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్షాల మద్దతును కూడగడుతున్న కేజ్రీవాల్ మంగళవారం కోల్‌కతాలో బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీతో భేటీ కాగా నేడు ముంబైలో ఎన్‌సీపీ చీఫ్ శరద్ పవార్‌తో పాటు శివసేన (యుబిటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేలతో సమావేశం కానున్నారు.కేజ్రీవాల్‌తో పాటు పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ఇతర ఆప్ నేతలు ఉద్ధవ్ ఠాక్రేతో ఆయన నివాసంలో సంప్రదింపులు జరపనున్నారు. ఇక ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను గుంజుకుంటూ కేంద్రం జారీ చేసిన ఆర్డినెన్స్‌పై పోరును జాతి పోరాటంగా అరవింద్ కేజ్రీవాల్ అభివర్ణించారు. తమ బిల్లులన్నీ రాజ్‌భవన్‌లో మగ్గుతున్నాయని తమిళనాడు సీఎం చెబుతున్నారని, ఇది కేవలం తమ పోరాటమే కాదని ఇది దేశవ్యాప్త పోరాటమని స్పష్టం చేశారు. ఢిల్లీ పోలీసులు మనీష్ సిసోడియాను ఎలా ట్రీట్ చేశారో మీరంతా చూశారని అన్నారు.


# అడుగంటుతున్న భూగర్భ జలాలు



హైదరాబాద్: బోర్ల మీద ఆధారపడి వ్యవసాయం చేసే కామారెడ్డి జిల్లాలో భూగర్భ జలాలు క్రమంగా అడుగంటుతున్నాయి. జనవరి నుంచి ఏప్రిల్?నెలాఖరు వరకు సగటున 4.75 మీటర్ల లోతుకు నీటి మట్టాలు పడిపోయాయి. యాసంగి సాగులో భాగంగా రైతులు బోర్లతో నీటిని తోడేయడం, 15 రోజులుగా ఎండలు తీవ్రమవ్వడంతో నీళ్లు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో సగటున నీటి మట్టాలు 13.59 మీటర్ల లోతులో ఉంది. జనవరిలో 8.84 మీటర్ల లోతులో ఉండా క్రమంగా తగ్గుతూ వచ్చాయి. ఫిబ్రవరిలో 10.64 మీటర్లకు, మార్చిలో 12.16 మీటర్లకు పడిపోయాయి. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో 4.50 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారు. అత్యధికంగా 3.50 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. వరికి నీటి వినియోగం ఎక్కువ. 2.75 లక్షల ఎకరాల్లో బోర్ల కిందనే సాగు చేశారు. దీంతో భూగర్భ జలాలు భారీగా తగ్గిపోయాయి. ఈ ఏరియాల్లో ఎక్కువగా.. ఏప్రిల్ నెలాఖరు నాటికి జిల్లాలోని పలు ఏరియాల్లో భారీగా నీటి మట్టాలు పడిపోయాయి. తాడ్వాయి మండలం కన్‌కల్‌లో 32.89 మీటర్ల లోతులోకి, లింగంపేట మండలం మోతేలో 29.19 మీటర్లు, భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డిలో 26.35 మీటర్లు, గాంధారి మండలం సర్వాపూర్?లో 20.28 మీటర్లు, బీర్కూర్ మండలం గుండెనెమ్లిలో 17.90 మీటర్లు, రాజంపేట మండలం ఆర్గొండలో 16.43 మీటర్లు, బీబీపేటలో 16.17 మీటర్లు, దోమకొండలో 15.88 మీటర్ల లోతులోకి నీటి మట్టాలు పడిపోయాయి.

## నూతన పార్లమెంట్ ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తున్నాం

### 19 ప్రతిపక్ష పార్టీలు



న్యూఢిల్లీ: పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈనెల 28న లాంఛనంగా ప్రారంభించనున్న విషయం తెలిసిందే. పార్లమెంట్ భవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం మధ్య, మే 28న జరగాల్సిన వేడుకను బహిష్క రిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావడం లేదని కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, తణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఆర్జేడీ, జేడీ(యూ), ఎన్సీపీ, ఎస్పీ, శివసేన (ఉద్ధవ్ ఠాక్రే), కమ్యూనిస్టులు సహా 19 ప్రతిపక్ష పార్టీలు ముక్త కంఠంతో ప్రకటించాయి ఈ మేరకు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. వచ్చే ఏడాది జరగనున్న జాతీయ ఎన్నికలకు ముందు రాజకీయ ప్రకటన చేయడానికి అధ్యక్షుడు ద్రౌపది ముర్ముకు బదులుగా కొత్త పార్లమెంట్‌ను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రణాళికలను ప్రతిపక్ష పార్టీలు ఖండించాయి. జాతిపిత మహాత్మా గాంధీ నుంచి పూర్తిగా భిన్నమైన అభిప్రాయాలను పంచుకున్న హిందుత్వ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్ జయంతి సందర్భంగా ఈవెంట్‌ను షెడ్యూల్ చేయడాన్ని కూడా వారిలో కొందరు విమర్శించారు.

కొత్త పార్లమెంటు భవన ప్రారంభోత్సవాన్ని బష్కరిస్తున్నట్టు ప్రకటించిన 19 పార్టీల్లో ....... కాంగ్రెస్, డీఎంకే,ఆప్, శివసేన (యూబీటీ), సమాజ్‌వాదీ పార్టీ, సీపీఐ, జార్ఖండ్ ముక్తి మోర్చా, కేరళ కాంగ్రెస్ (మణి), విడుదలై చిరుత్తైగళ్ కట్చి, రాష్ట్రీయ లోక్ దళ్, తృణమూల్ కాంగ్రెస్, జనతాదళ్ (యునైటెడ్), ఎన్‌సీపీ, సీపీఎం, ఆర్జేడీ, ఇండియన్ యూనయన్ ముస్లిం లీగ్, నేషనల్ కాన్ఫరెన్స్, రివల్యూషరీ సోషలిస్ట్ పార్టీ, ఎండీఎంకే ఉన్నాయి!

## మొండెం లేని తల దొరికిన కేసును ఛేధించిన పోలీసులు..




హైదరాబాద్: ఆరు రోజుల క్రితం మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తీగలగూడలో నల్లటి ప్లాస్టిక్ కవరులో మొండెం లేని తలను గుర్తించారు పోలీసులు. కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగుచూశాయి. మృతురాలి సోదరి, బావ గుర్తించడంతో ఆ డెడ్ బాడీ.. కేర్ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేసే ఎర్రం అనురాధదిగా నిర్ధారించారు. అనురాధ వడ్డీ వ్యాపారం నిర్వహించేవారనీ.. ఆ డబ్బు విషయంలో తలెత్తిన గొడవల వల్లే హత్యకు గురైనట్లు ఆమె కుటుంబసభ్యులు కూడా చెబుతున్నారు. సీసీ టీవీ ఫుటేజీ ద్వారా అక్కడ తలను పడేసిన హంతకుడు చంద్రమౌళిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లోనే అనురాధను హత్య చేశాడు నిందితుడు చంద్రమౌళి. డెడ్‌బాడీని చికెన్ కొట్టే కత్తితో ముక్కలు ముక్కలు చేశాడు. తల మూసీ నదిలో పడేసి.. మిగిలిన శరీర భాగాలను బకెట్లో కుక్కి ఫ్రిజ్‌లో దాచి పెట్టాడు. చైతన్యపురిలోని చంద్రమౌళి ఇంట్లో దాచిపెట్టిన మృతురాలి శరీర భాగాలను పోలీసులు, క్లూస్ టీమ్ స్వాధీనం చేసుకుని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. నిందితుణ్ని ఇంటికి తీసుకొచ్చి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు పోలీసులు. పోలీసుల దర్యాప్తులో సంచలన విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. చంద్రమౌళి ఇంట్లోనే అనురాధ రెంట్‌కు ఉంటున్నట్లు తెలిసింది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌తో అప్పుల పాలైన ఇంటి ఓనర్ చంద్రమౌళి.. అనురాధ దగ్గర రూ. 18లక్షలు అప్పు తీసుకున్నాడు. డబ్బులు తిరిగి అడగడంతోనే అనురాధను హత్య చేశాడు. ఆమె బ్రతికే ఉన్నట్లు నమ్మించదానికి మృతురాలి సెల్‌ఫోన్‌ను చంద్రమోహన్ వినియోగించినట్లు పోలీసులు గుర్తించారు. ఇంట్లో దుర్వాసన రాకుండా కర్పూరం ఇతర రసాయనాలు వినియోగించాడని వెల్లడించారు. హత్య చేసిన తర్వాత శరీర భాగాలను మాయం చేసేందుకు పలు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు చూశాడని వివరించారు. పక్కా ప్లాన్ ప్రకారమే అనురాధను హత్యచేసి.. మృతదేహాన్ని మాయం చేసే ప్రయత్నం చేసినట్లు పోలీసులు చెబుతున్నారు.

## నిక్కీ హెలీని కలిసిన కేటీఆర్



హైదరాబాద్: ఐక్యరాజ్యసమితి మాజీ అంబాసిడర్, దక్షిణ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హెలీని .. తెలంగాణ ఐటీశాఖ మంత్రి కేటీఆర్ కలిశారు. అమెరికా టూర్‌లో ఉన్న ఆయన వివిధ వ్యూహాత్మక అంశాలపై చర్చించారు. అమెరికా, ఇండియా సంబంధాల నేపథ్యంలో.. హైదరాబాద్, తెలంగాణ ప్రాముఖ్యత గురించి హెలీతో మంత్రి కేటీఆర్ ముచ్చటించారు. నిక్కీ హెలీతో దిగిన ఫోటోలను తన ట్విట్టర్‌లో కేటీఆర్ పోస్టు చేశారు. ఆర్థిక వ్యవస్థ, ఎన్నికలు, రాజకీయాల గురించి నిక్కీ హెలీతో విస్తృత స్థాయిలో అభిప్రాయాలను పంచుకున్నట్లు మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో తెలిపారు. ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికల రేసులో పోటీపడుతన్న నేపథ్యంలో నిక్కికి మంత్రి కేటీఆర్ బెస్ట్ విషెస్ తెలిపారు.

## నేడు ఎంసెట్ ఫలితాలు..




హైదరాబాద్: తెలంగాణ ఎంసెట్ ఫలితాలు గురువారం వెలువడనున్నాయి. ఫలితాలకు సంబంధించిన షెడ్యూల్‌లో అధికారులు స్వల్ప మార్పులు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ అగ్రికల్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఉదయం 9.30 గంటలకు ఫలితాలను విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి (ఉన్నత విద్య) వాకాటి కరుణ, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి విడుదల చేయనున్నారు. వాస్తవానికి ఇంతకు ముందు గురువారం 11 గంటలకు జేఎన్‌టీయూలో విడుదల చేయనున్నట్లు అధికారులు ప్రకటించిన విషయం విధితమే. ఇదిలా ఉండగా.. ఈ నెల 10, 11 తేదీల్లో ఎంసెట్ అగ్రికల్చర్ అండ్ మెడికల్ స్ట్రీమ్ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. 12 నుంచి 15 వరకు ఆరు విడుతల్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు జరిగాయి. ఇటీవల ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీట్లను విడుదల చేసి అభ్యంతరాలను అధికారులు స్వీకరించారు. తాజాగా ఫలితాలను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎం సెట్ ఇంజనీరింగ్ పరీక్షకు తెలంగాణతో పాటు ఏపీ నుంచి దాదాపు 2లక్షల మంది, అగ్రికల్చర్ పరీక్షకు దాదాపు లక్ష మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు.



## పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి కి సన్మానం



జన్నారం, మే 25, ప్రజాపాలన: మండలంలోని పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని 10/ 10 జిపి సాధించినందుకు, మంచిర్యాల జిల్లా అఖిల భారత విశ్వకర్మ అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ శాలువాతో సన్మానించారు బుధవారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన జడ్పీ హైస్కూల్ శ్రీరాముల సంహిత 10//10 జి పి సాధించినందుకు మండల విశ్వకర్మ సంఘం తరపున అభినందించారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల కలమడుగు చదువుతున్న విద్యార్థిని 10/10 జిపి రావడం హర్షనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో కేజీ టు పీజీ వరకు ఇంగ్లీష్ మీడియం ఉచిత విద్య అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పోటీపడి బోధించి నందున వారిని, అభినందించారు. ఈ కార్యక్రమంలో దేశరజి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా నాయకులు ఇళ్లేందుల అశోక్, జిల్లా నాయకులు ఇల్లేశ్వరం సత్య0 ,కట్ట నాగరాజు, శ్రీరాముల సత్తయ్య, పాల్గొన్నారు.

## చిరస్మరనీయుడు నల్లమల గిరి ప్రసాద్

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్, మే 24 ప్రజాపాలన ప్రతినిధి: చిరస్మరణీయుడు, ప్రజా నాయకుడు నల్లమల గిరిప్రసాద్ అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని కలకోట గ్రామంలో నల్లమల గిరి ప్రసాద్ 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తుపాకి పట్టి పోరాడారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా కార్యదర్శిగా, ఖమ్మం శాసన సభ్యునిగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా రాజ్యసభలో కమ్యూనిస్టు పక్ష నాయకునిగా పనిచేసిన గిరిప్రసాద్ ఎప్పుడు ఎక్కడ తన మార్గాన్ని వీడి రాజీ ధోరణిని ప్రదర్శించ లేదని, తనదైన పంథాలో రాజకీయాలను నడిపిన గిరిప్రసాద్ 1980 దశకంలో పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు చుక్కానిలా నిలిచారన్నారు. నిరంతరం ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రభుత్వాల తప్పిదాలను ఎత్తి చూపుతూ రాజకీయాలకు ఒక కొత్త ఒరవడిని తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యంగల ఏలేషు, బలుగూరి అచ్చయ్య మాతంగి, శ్రీనివాసరావు, మాతంగి జనార్ధన్, యంగల సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేతకాని మహర్ చైతన్య యాత్రను విజయవంతం చేయండి



జన్నారం, మే 25, ప్రజాపాలన: నేతకాని మహర్ చైతన్య యాత్రను విజయవంతం చేయాలని, ఆ సంఘం కుల హక్కుల సంఘాల సమన్యాయ సమితి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాధ్యక్షుడు గంగేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ గురువారం అదిలాబాదులో నేతకాని మహోర్ చైతన్య యాత్ర ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నియోజకవర్గాల వారీగా ఎస్సీ రిజర్వేషన్ స్థానాలలో నేతకాని సంఘం తరపున పోటీ చేస్తామని అన్నారు. ఈ ఆదిలాబాద్ జిల్లాలో జరిగే సభకు అధిక సంఖ్యలో నేతకాని సంఘు కుల సభ్యులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## త్రిపుర రాష్ట్ర టూరిజం అంబాసిడర్‌గా గంగూలీ

త్రిపుర: భారత క్రికెట్ దిగ్గజం, టీం ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక బాధ్యతలు చేపట్టబోతున్నారు. గంగూలీని త్రిపుర టూరిజం అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు గంగూలీని కోల్‌కతాలోని ఆయన నివాసంలో త్రిపుర పర్యాటక శాఖ మంత్రి సుశాంత్ చౌదరి సమావేశమై తమ ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియజేశారు. వారి ప్రతిపాదనను గంగూలీ అంగీకరించారు.'త్రిపుర టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండాలనే మా ప్రతిపాదనను భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అంగీకరించడం గర్వించదగ్గ విషయం. ఈ రోజు నేను ఆయనతో టెలిఫోన్‌లో సంభాషించాను. అతని భాగస్వామ్యం ఖచ్చితంగా త్రిపుర రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రోత్సాహాన్ని ఇస్తుందని నేను విశ్వసిస్తున్నాను' అని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా అన్నారు.కాగా, గంగూలీ వచ్చే నెల ప్రారంభంలో విదేశీ పర్యటకు వెళ్లనున్నారు. పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత జూన్ చివరిలో త్రిపుర రాజధాని అగర్తలాలో పర్యటించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# కోదాడలో ట్రయాంగిల్ ఫైట్ తప్పదా..?

నల్గొండ, మే 24, :తెలంగాణ, ఏపీ సరిహద్దుల్లో ఉండే కోదాడలో.. రాజకీయం రసవత్తరంగా మారింది. ఇంకొన్ని నెలల్లోనే ఎన్నికలు జరగనుండటంతో.. నియోజకవర్గంలో పొలిటికల్ హీట్ అమాంతం పెరిగిపోయింది. మరోసారి పోటీలో నిలిచేందుకు సిట్టింగ్ ఎమ్మెల్యే రూటు క్లియర్ చేసుకుంటుండగా.. ఆశావహులు కూడా తమ ప్రయత్నాల్లో బిజీ అయిపోయారు. ఇక.. గులాబీ పార్టీకి ఎలాగైనా చెక్ పెట్టాలని.. మిగతా పార్టీలు గట్టిగా ట్రై చేస్తున్నాయి. మరి.. విపక్షాల నుంచి టికెట్ రేసులో ఉన్న నేతలెవరు? కోదాడ సెగ్మెంట్‌లో ఈసారి కనిపించబోయే సీనేంటి? ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాలు ఒకెత్తయితే.. కోదాడ మాత్రం కాస్త డిఫరెంట్. తెలంగాణ సరిహద్దు సెగ్మెంట్ అయిన కోదాడలో.. ఏపీ రాజకీయాలు కూడా బాగా ప్రభావితం చేస్తాయ్. ఉమ్మడి జిల్లా మొత్తంలో.. సెటిలర్ల ఓట్ బ్యాంక్ ప్రభావం ఉన్న నియోజకవర్గం కూడా ఇదే. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని చాలా గ్రామాలు, పట్టణాల నుంచి.. వివిధ అవసరాల కోసం కోదాడకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇప్పటికీ.. అక్కడ ఏపీ, తెలంగాణ కలిసిన వాతావరణం కనిపిస్తుంటుంది. మొదట్నుంచి.. తెలంగాణవాదం తక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో కోదాడ ఒకటిగా చెబుతుంటారు. కానీ.. గత ఎన్నికల్లో తొలిసారి అది బ్రేక్ అయింది. అనూహ్యంగా.. గులాబీ జెండా ఎగిరిందనే అభిప్రాయం బలంగా ఉంది. 1962లో ఏర్పడిన కోదాడ నియోజకవర్గానికి.. ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్, తెలుగుదేశం అభ్యర్థులు చెరో ఐదు సార్లు గెలిచాయ్. మొట్టమొదటిసారిగా గత ఎన్నికల్లో.. అధికార బీఆర్ఎస్ తరఫున.. బొల్లం మల్లయ్య యాదవ్ గెలిచారు. కోదాడ నియోజకవర్గం పరిధిలో మొత్తం ఆరు మండలాలున్నాయి. అవి.. మునగాల, నడిగూడెం, కోదాడ, మోతె, చిలుకూరు, అనంతగిరి. వీటి పరిధిలో.. 2 లక్షల 25 వేల మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో బీసీల ఓట్ బ్యాంక్ అధికంగా ఉంటుంది. వీరిలో.. యాదవ సామాజికవర్గం ఓట్ బ్యాంక్ బలంగా ఉంది. అదే.. సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ . రాజకీయంగా బలపడేందుకు కారణమని




చెబుతున్నారు. అదే విధంగా.. కోదాడ నియోజకవర్గంలో.. వెలమ, కమ్మ సామాజికవర్గం ఓటర్లు కూడా 30 వేలకు పైనే ఉంటారు. వీళ్లంతా.. గతంలో తెలుగుదేశం ఓట్ బ్యాంక్‌గా ఉండగా.. ఇప్పుడు టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన బొల్లం మల్లయ్య యాదవ్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. కోదాడ పట్టణం, మండల పరిధిలో.. సెటిలర్ల ఓటర్ల ప్రభావం అధికంగా ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న టీడీపీ ప్రభావం కూడా తనకు అనుకూలంగా ఉంటుందని మల్లయ్య యాదవ్ అంచనా వేస్తున్నారు. అదేవిధంగా.. మునగాల, నడిగూడెం, మోతె మండలాల్లో సీపీఎం, చిలుకూరు మండలంలో సీపీఐ ప్రభావం కనిపిస్తుంది. నిజానికి కోదాడ నియోజకవర్గం.. మొదట కాంగ్రెస్‌కు.. తర్వాత తెలుగుదేశానికి కంచుకోటగా మారిపోయింది. గత ఎన్నికలకు ముందు టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన తర్వాత.. బొల్లం మల్లయ్య యాదవ్ కూడా సైకిల్ దిగి కారెక్కడంతో.. తెలుగుదేశం ఓట్ బ్యాంక్ అంతా బీఆర్ఎస్ వైపు మళ్లింది. దాంతో.. మల్లయ్య యాదవ్ తొలిసారి గులాబీ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి.. గెలుపు జెండా ఎగరేశారు. గత ఎన్నికల సమయంలో.. టీడీపీ టికెట్ ఆశించి భంగపడిన బొల్లం మల్లయ్యకు.. బీఆర్ఎస్ నుంచి ఊహించని ఆఫర్ వచ్చింది. చివరి నిమిషంలో కారు పార్టీ టికెట్ దక్కించుకొని.. అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి.. ఉత్తమ్ పద్మావతిపై గెలుపొందారు.కోదాడలో తొలిసారి గులాబీ జెండా ఎగరేసి సత్తా చాటారు. వాస్తవానికి.. అప్పటిదాకా బీఆర్ఎస్ కోదాడ ఇంచార్జ్‌గా ఉన్న శశిధర్ రెడ్డి అధికార పార్టీ నుంచి టికెట్ ఆశించారు. కానీ.. పరిస్థితులకు తగ్గట్లుగా గెలుపు గుర్రాన్ని సెలక్ట్ చేసి.. కేసీఆర్ తన రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించారు. మల్లయ్య యాదవ్‌కు టికెట్ ఇచ్చి.. కాంగ్రెస్‌ని దెబ్బకొట్టారు. అయితే.. ఇప్పుడు కోదాడ బీఆర్ఎస్‌లోనూ వర్గ పోరు కనిపిస్తోంది. పార్టీలో సీనియర్ల వర్గం, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ వర్గం మధ్య.. ఆధిపత్య పోరు కనిపిస్తోంది. అయినా.. అవేవీ తనకు పెద్ద సమస్య కాదనే విశ్వాసంతో ఉన్నారు ఎమ్మెల్యే. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులతో పాటు ప్రజలు తన వైపే ఉన్నారన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు మల్లయ్య యాదవ్.సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ధీమా ఇలా ఉంటే.. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పార్టీ నేత శశిధర్ రెడ్డి, కోదాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త లక్ష్మీనారాయణ.. ఓ వర్గంగా ఏర్పడి.. ఎమ్మెల్యేకు దూరంగా ఉంటున్నారు. ఎలాగైనా రానున్న ఎన్నికల్లో వాళ్ల ముగ్గురిలో.. ఎవరో ఒకరు టికెట్ దక్కించుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఇక.. సూర్యాపట జడ్పీ ఛైర్‌పర్సన్‌గా ఉన్న గుజ్జ దీపిక భర్త యుగంధర్ రావు కూడా ఇప్పుడు కోదాడ బీఆర్ఎస్ టికెట్ రేసులోకి వచ్చారు. జిల్లా మంత్రి జగదీశ్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో ఉన్న సంబంధాలతో.. రాబోయే ఎన్నికల్లో పోటీకి సై అంటున్నారు. తన సామాజిక వర్గానికి చెందిన యుగంధర్ రావు సీన్‌లోకి వస్తే.. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు కూడా ఆయనకే మద్దతు తెలిపే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న బొల్లం మల్లయ్య యాదవ్‌ని గనక అధిష్టానం మార్చాల్సి వస్తే.. గుజ్జ యుగంధర్ రావుకే తొలి ప్రాధాన్యం ఉంటుందని.. గులాబీ పార్టీ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. అంగ, అర్థ బలం మెండుగా ఉండటంతో పాటు.. సూర్యాపేట జడ్పీ ఛైర్మన్‌గా యుగంధర్ రావు భార్య దీపిక ఉండటం, ప్రజల్లో క్లీన్ ఇమేజ్ పొందడంతో.. టికెట్ రేసులో ఆయన ముందుకొచ్చారు. గ్రూపు తగాదాలతో మల్లయ్య యాదవ్‌కు టికెట్ దక్కకపోతే.. అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిగా.. యుగంధర్ రావుకే చాన్స్ రావొచ్చనే ప్రచారం జోరుగు సాగుతోంది. కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్.. గతంలో టీడీపీ, కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. ప్రస్తుతం.. నల్గొండ ఎంపీగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి.. తొలిసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించింది ఇక్కడి నుంచే. అయితే.. 2009లో కొత్తగా ఏర్పడిన హుజూర్‌నగర్‌కు ఆయన వెళ్లడంతో.. తర్వాత కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వం లేదనే చర్చ జరిగింది. దాంతో.. 2014 ఎన్నికల్లో స్వయంగా తన సతీమణి పద్మావతిని.. కోదాడ బరిలో నిలిపారు ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఆ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి.. ఎమ్మెల్యేగా కొనసాగారు. అయితే.. గత ఎన్నికల్లో మాత్రం స్వల్ప ఓట్ల తేడాతో పద్మావతి ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత.. చాలా మంది కాంగ్రెస్ ముఖ్య నేతలు.. బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. దాంతో.. గతంలో కంటే కోదాడలో కాంగ్రెస్ మరింత బలహీనపడిందే అభిప్రాయాలున్నాయి. పార్టీ గత వైభవాన్ని పొందాలంటే.. ఈసారి కోదాడ నుంచి కాంగ్రెస్ తరఫున ఉత్తమ్ కుమార్ రెడ్డి పోటీ చేయాలని.. క్యాడర్ బలంగా కోరుకుంటోంది. ఇప్పటికే.. హుజూర్ నగర్, కోదాడలో సర్వే చేయించిన ఉత్తమ్.. కోదాడ నుంచే పోటీకి మొగ్గు చూపుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నా.. కోదాడలో తానే పోటీ చేస్తానని ఉత్తమ్ పద్మావతి చెబుతున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అవినీతే తనను గెలిపిస్తుందని.. ప్రజలంతా స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని పద్మావతి అంటున్నారు. గత ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో కోదాడను చేజార్చుకున్న కాంగ్రెస్.. ఈసారి కచ్చితంగా విజయం సాధించేందుకు గట్టిగా ప్రయత్నిస్తోంది. మరోవైపు.. ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కోదాడలో కాంగ్రెస్ విజయంపై ఫుల్ కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. కాంగ్రెస్ హయాంలోనే.. ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని అంటున్నారు. రాబోయే ఎన్నికల్లో కోదాడలో హస్తం పార్టీకి 50 వేలకు పైనే మెజారిటీ వస్తుందని నమ్మకంగా చెబుతున్నారు ఉత్తమ్. ఒక్క ఓటు తగ్గినా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికే కాంగ్రెస్ రెండు వర్గాలు వీడిందనే అభిప్రాయం పార్టీ క్యాడర్‌లో వ్యక్తమవుతోంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వర్గం ఒక వైపు.. పార్టీ సీనియర్ నేతల గ్రూప్ మరోవైపు అన్నట్లుగా.. కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో.. కోదాడలో ప్రముఖ విద్యావేత్త పందిరి నాగిరెడ్డి ఉత్తమ్ దంపతులతో సంబంధం లేకుండా.. కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో.. ఆయన కూడా టికెట్ ఆశిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇక.. కోదాడ అసెంబ్లీ సెగ్మెంట్‌లో.. బీజేపీ, తెలుగుదేశం, బీఎస్పీల పరిస్థితి నామమాత్రమే అని చెప్పొచ్చు. వామపక్ష పార్టీలు.. రెండు, మూడు మండలాలకే పరిమితమైపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే సత్తా ఉన్నా.. అసెంబ్లీకి ఒంటరిగా పోటీ చేస్తే.. డిపాజిట్ కూడా దక్కే పరిస్థితి లేదు. ఓవరాల్‌గా కోదాడ నియోజకవర్గంలో.. ఈసారి కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే హోరాహోరీ పోటీ ఖాయంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో సానుభూతి కలిసొచ్చినప్పటికీ.. రాజకీయంగా దానిని నిలబెట్టుకోవడంలో.. మల్లయ్య యాదవ్ సక్సెస్ కాలేకపోయారనే విమర్శలున్నాయి. పార్టీలో నెలకొన్న వర్గపోరు.. సిట్టింగ్ ఎమ్మెల్యేను బాగా ఇబ్బంది పెడుతోంది. స్థానికంగా గట్టి పట్టు ఉన్నప్పటికీ.. ఉత్తమ్ దంపతుల విక్టరీ కొడతారా? లేదా? అన్నది ఆసక్తిగా మారింది. ఏదేమైనా.. రానున్న ఎన్నికల్లో కోదాడ పోరు రసవత్తరంగా మారే అవకాశాలున్నాయి. బీఆర్ఎస్‌లోని వర్గ పోరే తమకు కలిసొస్తుందనే భావనలో కాంగ్రెస్ ఉంది. ఈ పరిస్థితుల్లో.. కోదాడ నియోజకర్గంలో ఎలాంటి సీన్ కనిపించబోతుందన్నది ఆసక్తిగా మారింది.

## బహిరంగ సభ వాల్ పోస్టర్ విడుదల సిపిఐ నాయకులు




ఇబ్రహీంపట్నం మే తేది 24 ప్రజాపాలన ప్రతినిధి:భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రజా పోరు బాట యాత్ర సందర్భంగా జరుగుతున్న ముగింపు బహిరంగ సభను కొత్తగూడెంలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బహిరంగ సభ గోడ పత్రికను ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి పూల యాదయ్య ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డాగ్ బంగ్లాలో ఆవిష్కరించారు. ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య.హాజరైనారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తెలంగాణ వ్యాప్తంగా వందలాది యాత్రలు సిపిఐ ఆధ్వర్యంలో జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో" ప్రజా గర్జన" బహిరంగ సభ జరుగుతుందని అన్నారు. ఈ బహిరంగ సభలో వేలాది ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మంచాల మండల కార్యదర్శి రాజు నాయక్ నియర్ నాయకులు ఆల్లిమదిన్, అనంతరెడ్డి, విజయ కుమార్, బండ నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్**



మంచిర్యాల బ్యూరో, మే 24, ప్రజాపాలన :రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం చేపట్టిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ రవిందర్ సింగ్, మేనేజింగ్ డైరెక్టర్ వి.అనిల్కుమార్, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ఈసారి ముందస్తుగా ఏప్రిల్ 10వ తేదీ నుండే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభించిందని, ఇప్పటి వరకు 4.55 లక్షల మంది రైతుల వద్ద నుండి 28.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే 15 రోజుల్లో మిగతా ధాన్యం అంతా కొనుగోలు చేయడంపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించాలని, అత్యవసర పరిస్థితులలో ఇంటర్మీడియట్ గోదాములను వినియోగించుకోవాలని, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైస్ మిల్లులు, ఇంటర్మీడియట్ గోదాముల విషయంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే పొరుగున ఉన్న జిల్లా కలెక్టర్ల సహాయం తీసుకొని ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవంతరాలు జరగకుండా చూడాలని తెలిపారు. సరిహద్దు జిల్లాల కలెక్టర్లు పక్క రాష్ట్రం నుంచి ఎటువంటి ధాన్యం మన కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

**కోనుగోలు కు అవసరమైన ఏర్పాట్లు చేశాం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 85 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందని, సంబంధిత ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు ట్యాగ్ చేయడం జరిగిందని, రైసిమిల్లులలో తగినంత స్థలం లేని పక్షంలో ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో 50 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని అంచనా ఉందని, కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమకుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవాలి: నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి

మంచిర్యాల బ్యూరో, నిర్మల్, మే 24, ప్రజాపాలన:తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు, పదేండ్ల జిల్లా ప్రగతిని చాటుతూ పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా పాలనాధికారి వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా పాలనాధికారి సమావేశం మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల నిర్వహించే కార్యక్రమం పై జిల్లా అధికారులతో, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ తో కలసి కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల జూన్ 2వ తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పదేళ్ళ ప్రగతి ని చాటిచెపుతూ ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.మండల, నియోజక వర్గం, జిల్లా వారిగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్ల పై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు.

**రెండవ రోజు జూన్ 3:**జూన్ 3 శనివారం నాడు 'తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లా లోని అన్ని రైతు వేదికలు కేంద్రంగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలను, ఉచిత కరంటు, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాల విశిష్టతను తెలియజేసే ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలని అన్నారు.

**మూడవ రోజు జూన్ 4**: జూన్ 4వ తేదీ ఆదివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో "సురక్షా దినోత్సవం" నిర్వహించడం జరుగుతుందని %ాా% ప్రవీణ్ కుమార్ తెలిపారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషిని, ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని, రాష్ట్ర పోలీసు శాఖ సమర్ధవంతమైన సేవలను వివరించే విధంగా రాష్ట్ర, జిలాస్థాయిలో కార్యక్రమాలుంటాయని తెలిపారు.

5కె రన్ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలకు సంబంధించి స్పెషల్ అధికారులను నియమించడం జరుగుతుందని అన్నారు.

**నాలుగవ రోజు జూన్ 5:**జూన్ 5వ తేదీ సోమవారం నాడు "తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం" గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ స్థాయిలో రైతులు, వినియోగదారులు, విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధు లతో సమావేశం ఏర్పాటు చేయాలని, విద్యుత్ రంగంలో జిల్లా సాధించిన గుణాత్మక మార్పును సభల్లో వివరించాలని ఈ సభ కు వెయ్యి మంది హాజరయ్యే విధంగా చూడాలని అన్నారు.

**ఐదవ రోజు జూన్ 6** :జూన్ 6వ తేదీ మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం" లో భాగంగా పారిశ్రామిక వాడలు, ఐటీ కారిడార్లలో సభలు నిర్వహించాలని . ఆయా రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించాలని తెలిపారు.

**ఆరవ రోజు జూన్ 7** :జూన్ 7వ తేదీ బుధవారం "సాగునీటి దినోత్సవం" లో భాగంగా సాగునీటి రంగంలో సాధించిన రికార్డు స్థాయి ప్రగతిని వివరిస్తూ ప్రతి నియోజకవర్గంలో సభలు ఏర్పాటు చేయాలని ఫ్లెక్సీ లో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.



**ఏడవ రోజు జూన్ 8 :** జూన్ 8వ తేదీ గురువారం "ఊరూరా చెరువుల పండుగ" నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా డప్పులు, బోనాలు, బతుకమ్మలతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు, గోరేటి వెంకన్న రాసిన చెరువు పాటలు సహా చెరువుమీద ఇతర కవులు రాసిన పాటలను, మత్స్య కారుల వలల ఊరేగింపులతో ఘనంగా నిర్వహించాలని, చెరువు కట్టలపై సభలు నిర్వహించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసిచెరువు కట్టమీద సహపంక్తి భోజనాల ఏర్పాట్లు చేయాలని అన్నారు.

**ఎనిమిదివ రోజు జూన్ 9** :జూన్ 9 శుక్రవారం రోజున "తెలంగాణ సంక్షేమ సంబురాలు" లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం అందించిన ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలు నిర్వహించాలని అన్నారు.

**తొమ్మిడవ రోజు జూన్ 10:** జూన్ 10వ తేదీ, శనివారం "తెలంగాణ సువరిపాలన దినోత్సవం" లో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి, రాష్ట్రంలో వరిపాలన సంస్కరణల ద్వారా ప్రభుత్వ వ్యవస్థలను ప్రజలకు మరింత చేరువ చేయడం ద్వారా కలిగిన మేలును తెలియజేసే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు .

**వదవ రోజు జూన్ 11:**జూన్ 11వ తేదీ, ఆదివారం నాడు "తెలంగాణ సాహిత్య దినోత్సవం" నిర్వహించడం జరుగుతుందని జిల్లా స్థాయి లో కవి సమ్మేళనాలు, సారధి కళాకారులతో ఆట పాట నిర్వహించాలని, తెలంగాణ సాధించిన ప్రగతి ప్రతిబింబించేలా జిల్లా, రాష్ట్రస్థాయిలో కవితల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులందజేయడం జరుగుతుంది.

**పదకొండవ రోజు జూన్ 12**: జూన్ 12వ తేదీ సోమవారం "తెలంగాణ రన్" నిర్వహించి అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం 6 గంటలకు తెలంగాణ రన్ కార్యక్రమం పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.

**పన్నెండవ రోజు జూన్ 13:** జూన్ 13 మంగళవారం "తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం" లో భాగంగా మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సమావేశంలో వివరిస్తారు. ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం చేస్తారు.

**పదమూడవ రోజు జూన్ 14:** జూన్ 14వ తేదీ బుధవారం "తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవా"న్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగంలో జరిగిన విప్లవాత్మక అభివృద్ధి గురించిన సమాచారాన్ని, సందేశాలను జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అందజేయాలని, ప్రభుత్వం అనుసరిస్తున్న వైద్య విధానాల ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ది గురించి నియోజకవర్గాల్లో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

**వద్నాలుగవ రోజు జూన్ 15:**జూన్ 15 గురువారం "తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం" సందర్భంగా దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ వల్లెలు సాధించిన ప్రగతిని తెలిపే పలు కార్యక్రమాలు చేపట్టాలని అవార్డు సాధించిన ఉత్తమ గ్రామ పంచాయతీల సర్పంచులకు, ఉత్తమ మండలాల ఎంపీపీలకు సన్మానాలు, తదితర ఏర్పాటు చేయాలని తెలిపారు.

**పదిహేనవ రోజు జూన్ 16**: జూన్ 16వ తేదీ శుక్రవారం "తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం" లో భాగంగా పట్టణ ప్రగతి ద్వారా ప్రతి కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పట్టణాలు సాధించిన ప్రగతిని, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే కార్యక్రమాలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

**పదహారవ రోజు జూన్ 17:**జూన్ 17వ తేదీ శనివారం "తెలంగాణ గిరిజనోత్సవం" లో భాగంగా నూతనంగా ఏర్పడిన గిరిజన గ్రామాల్లో సభలు నిర్వహించాలని గిరిజన సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి వివరిస్తారు.

**పదిహేడవ రోజు జూన్ 18**:జూన్ 18వ తేదీన ఆదివారంనాడు "తెలంగాణ మంచి నీళ్ల పండుగ" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని . సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఎదుర్కొన్న తాగునీటి ఎద్దడి నుంచి నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు బిగించి ఉచితంగా స్వచ్ఛమైన సురక్షితమైన నీటిని సరఫరా చేస్తున్న తీరును వివరించే కార్యక్రమాలు ఉంటాయి.

**పద్దెనిమీదవ రోజు జూన్ 19:**జూన్ 19వ తేదీ సోమవారం "తెలంగాణ హరితోత్సవం" లో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా లో పచ్చదనాన్ని పెంచడానికి పెద్ద ఎత్తున జరిగిన కృషిని, తద్వారా అడవులు పెరిగిన తీరును వివరించి హరితహారం లో లక్ష్యాలను సాధించాలని అన్నారు.

**పంతోమ్మిదవ రోజు జూన్ 20** :జూన్ 20 మంగళవారం "తెలంగాణ విద్యాదినోత్సవం" లో జిల్లా వ్యాప్తంగా అన్నిరకాల విద్యా సంస్థల్లో సభలు నిర్వహించి విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలను, అదేరోజున ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న మన ఊరు మన బడి పాఠశాలల ప్రారంభోత్సవాలు, తదితర నిర్వహించాలని

**ఇరవై వ రోజు జూన్ 21:**జూన్ 21వ తేదీ బుధవారం ' తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం" దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర మత ప్రార్ధనా మందిరాల్లో వివిధ కార్యక్రమాలు ఉంటాయి.

**ఇరవై ఒకటవ రోజు జూన్ 22**: జూన్ 22వ తేదీ గురువారం "అమరుల సంస్మరణ" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ వ్యాప్తంగా పల్లెపల్లెనా, పట్టణాలు, నగరాల్లో, విద్యాలయాల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటించి, మౌనం పాటించాలని, అమరుల సంస్మరణ తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, అటవీ శాఖ అధికారి, బిఆర్ ఒ లోకేష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ ఒకే చోట అందించేందుకు సమీకృత కలెక్టరేట్ ఏర్పాటు

### ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్




మంచిర్యాల బ్యూరో, మే24, ప్రజాపాలన :జిల్లాలో ప్రజలకు క్షేత్రస్థాయి సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్లు డి. మధుసూదన్ నాయక్, బి. రాహుల్తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాగా ఏర్పడిన తరువాత ప్రజలకు క్షేత్రస్థాయిలో సుపరిపాలన అందించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలకు ఏకం చేస్తూ సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలకు ప్రభుత్వం తరుపున సేవలు అందించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలను ఒకే చోట కేంద్రీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా ఒకే చోట అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల చిరకాల కోరిక అయిన మంచిర్యాల జిల్లాను ఏర్పాటు చేయడమే కాకుండా వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించేందుకు సన్నాహాలు చేస్తున్నామని, ఈ పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని , అనంతరం వైద్య కళాశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తారని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో కాళేశ్వరం నుండి 1 లక్ష ఎకరాలకు నీరు అందించే 1 వేయి 658 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన చెన్నూర్ ఎత్తిపోతల పథకం, మందమర్రి పట్టణం సమీపంలో 500 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే పామాయిల్ ఫ్యాక్టరీ పనులకు భూమి పూజ చేస్తారని, గోదావరి నదిలో అంతర్గాం నుండి మంచిర్యాల వరకు నిర్మించబోయే వంతెన పనులతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేస్తారని తెలిపారు. 1 లక్ష మందికి పైగా జిల్లా ప్రజలతో ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలికి బహిరంగ సభ నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యమంత్రి పర్యటించే తేదీని త్వరలోనే ఖరారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవులు ముఖ్యం కాదు





చేవెళ్ల వే 24,(ప్రజాపాలన ):బిఆర్ఎస్ పార్టీలో 8 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేశానని మాజీ చేవెళ్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వనం లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పని చేశానని తమకు సమాచారం ఇవ్వకుండా పదవి నుంచి తొలగించడం బాధ కలిగించిందన్నారు. పదవులు శాశ్వతం కావని పదవులు ఇచ్చేది ప్రజలు నిర్ణయిస్తారన్నారు. ఎమ్మెల్యే తమకు సమాచారం ఇస్తే బాగుండేదన్నారు. 111 జిఒ విషయంలో ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే కలిసిన సందర్భంలో కూడా తమకు సమాచారం లేదన్నారు. 111 జీఓ ఎత్తేసినందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలుపమన్నారు. కెసిఆర్ కెటిఆర్ ఏపనిచ్చిన అమలు చేస్తామన్నారు. ఎంఎల్ సి పట్నం మహేందర్ రెడ్డి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం అందరి ఆశీస్సులు తమకు ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే తనను సడన్గా పదవి నుంచి తొలగించడానికి కారణమేంటో తెలియదన్నారు. పదవి నుండి ఎందుకు తీశారని విలేకరులు ప్రశ్నించగా! పదవి ఎందుకు తీసేషారో తను అడగలేదన్నారు. తీయడానికి కారణం ఎమ్మెల్యేనే చెప్పాలన్నారు. బిఆర్ఎస్ లో రెండు వర్గాలా! అని జర్నలిస్టులు ప్రశ్నించగా! కెసిఆర్ పార్టీ బిఆర్ఎస్ అని పార్టీలో వర్గాలు లేవన్నారు. తమ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మొయినాబాద్ మండలం మాజీ ఎంపీటీసీ యాదయ్య నవాబ్ పేట్ మండలం అక్నాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్, గౌస్ బాయ్ రాంచందర్, శంకర్పల్లి మండలం మహేందర్ రెడ్డి, శీను చేవెళ్ల మండలం సర్పంచు లక్ష్మయ్య, సర్పంచ్ భాస్కర్, మైనారిటీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మదన్ షా, బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్, ఎస్ మహిపాల్ రెడ్డి కె విక్రమ్ గౌడ్ మోత్కుపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన


సంపాదకీయం

గురువారం 25, మే 2023

## ఓటుకు పునాది.. స్థానిక అభివృద్ధే!

శాసనసభ ఎన్నికల్లో ప్రజలు వ్యక్తిగత, స్థానిక, రాష్ట్ర ప్రయోజనాలను కోరుకుంటారు. కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ ఓటమికి స్థానిక అంశాలను స్పృశించని ఆ పార్టీ ఎజెండాయే కారణమైంది. స్థానిక ఎజెండాతో కాంగ్రెస్ ఎన్నికల రంగంలోకి దిగితే బీజేపీ జాతీయ ఎజెండాతో బరిలోకి దిగింది. కాంగ్రెస్ ఎజెండాను ప్రజలు స్వీకరించి బీజేపీ ఎజెండాను తిరస్కరించారు.ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్న బీజేపీ ఎత్తుగడలను ముస్లిం సమాజం కూడా ఈసారి విజ్ఞతతో ఆలోచించి తిప్పికొట్టింది. మైనారిటీ ఓట్లను జేడీఎస్, కాంగ్రెస్ చీలిస్తే, ఆ పార్టీల్లో ఎవరికీ ప్రయోజనం ఉండదని, తనకు లబ్ధి చేకూరుతుందని బీజేపీ భావించింది. దీనిని అర్థం చేసుకున్న ముస్లిం సమాజం తమ ఓట్లు చీలకుండా చూసి బీజేపీ పన్నాగాన్ని తిప్పికొట్టింది.కర్ణాటక ఎన్నికల్లో ప్రధానంగా రెండు ఎజెండాలు ప్రజల ముందుకు వచ్చాయి. పాలకపక్షం బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు, హిజాబ్, హలాల్, ఆజాన్, టిప్పు సుల్తాన్, అమూల్ మిల్క్, బజరంగ్ బలి, కేరళ స్టోరీ, మోదీ చరిష్మాను ఎజెండాగా చేసుకుంది. ప్రతిపక్ష కాంగ్రెస్ రూ. 3,000 నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటిలో ఒక మహిళకు రూ. 2000 పింఛన్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, దారిద్ర్యరేఖకు దిగువన ఉండే కుటుంబాల్లో ఒక్కొక్కరికి నెలకు పది కిలోలు ఉచితంగా బియ్యం పంపిణీ వంటి సంక్షేమ ఎజెండాను నమ్ముకుంది. దీంతోపాటు బీజేపీ హయాంలో జరిగిన అవినీతి, అధిక ధరలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టింది. తాము అధికారంలోకి వస్తే, మత విద్వేషాలకు కారణం అవుతున్న పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాతోపాటు బజరంగ్‌దళ్‌ను కూడా నిషేధిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో బీజేపీ, తనకు మరో అస్త్రం దొరికినట్లు సంబురపడింది. బజరంగ్‌దళ్‌ను హనుమంతుడితో పోల్చుతూ, బజరంగ్‌దళ్‌ను నిషేధించటం అంటే హనుమంతుడిని అవమానించటం అన్నట్లుగా ప్రచారానికి దిగింది. సామూహిక హనుమాన్ చాలీసా పరాయణం వంటివి చేపట్టింది. విద్వేషాలు రేపే విధంగా రూపొందించిన కేరళ స్టోరీ సినిమాను ప్రచార అస్త్రంగా మల్చుకుంది. బీజేపీ ప్రచారంలో స్థానిక నాయకత్వాన్ని పక్కనబెట్టి ప్రధాని మోదీ, అమిత్ షాలే ముందుండగా, కాంగ్రెస్ పార్టీ స్థానికుడైన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, మాజీ సీఎం సిద్ధరామయ్య, కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌ల సారథ్యంలో ప్రచారం జరిపింది. రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ ప్రచారానికి వచ్చినప్పటికీ స్థానిక నాయకత్వ ప్రచారానికి ప్రాధాన్యత ఇచ్చారు.కర్ణాటకలో 5.3 కోట్ల మంది ఓటర్లలో లింగాయత్ సామాజిక వర్గం వారు 18 శాతం ఉన్నారు. వీరు దాదాపు 90 నుంచి 100 అసెంబ్లీ స్థానాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలరు. దక్షిణాదిలో కర్ణాటకలో మాత్రమే బీజేపీ అధికారంలోకి రావటానికి లింగాయత్‌ల మద్దతే ప్రధాన కారణం. కర్ణాటకను పాలించిన సీఎంలలో 9 మంది ఆ వర్గం వారే. ముస్లింలకు విద్య, ఉద్యోగాలలో ఉన్న 4 శాతం రిజర్వేషన్లను బీజేపీ ఎన్నికలకు ముందు రద్దు చేసి దానిని చెరి సగం చొప్పున లింగాయత్‌లకు, రాష్ట్రంలో మరో కీలక సామాజికవర్గమైన వక్కలిగలకు పంచింది. ఈ విధంగా ఒక్క దెబ్బకు రెండు పిట్టలు రాలుతాయని బీజేపీ అంచనా వేసింది. అలాగే లింగాయత్ సామాజిక వర్గానికి పెద్దదిక్కు వంటి యెడ్యూరప్పను ప్రసన్నం చేసుకునేందుకు పార్టీ పార్లమెంట్ బోర్డులో స్థానం కల్పించింది. మరోవైపు ఈ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి 69 మందికి టికెట్ ఇచ్చింది. కానీ యెడ్యూరప్పను 2021లో అర్థాంతరంగా సీఎం పదవి నుంచి దించడం, అలాగే ఇదే సామాజిక వర్గానికి చెందిన మాజీ సీఎం జగదీశ్ షెట్టర్, తాజా మాజీ సీఎం లక్ష్మణ్ సవదికి పార్టీ టికెట్ నిరాకరించడం వంటి చర్యలు లింగాయత్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయి. దీంతో బీజేపీ ఎన్ని కబుర్లు చెప్పినా వారు ఆ పార్టీని ఈసారి నమ్మలేదు. అంతేగాక, బీజేపీ చేస్తున్న మత విభజన రాజకీయాల పట్ల కూడా వారిలో విముఖత ఏర్పడింది. ఫలితంగానే, బీజేపీ తరఫున పోటీ చేసిన 69 మంది లింగాయత్‌లలో 15 మంది మాత్రమే గెలిచారు. పార్టీ ప్రయోజనాలకంటే తమ ఆత్మగౌరవమే మిన్న, రాష్ట్ర ప్రయోజనాలే మిన్న అని లింగాయత్ సామాజిక వర్గం చాటి చెప్పిందనడానికి ఈ ఫలితాలే నిదర్శనం.కర్ణాటకలో లింగాయత్‌ల తర్వాత అత్యధిక సంఖ్యలో (13 శాతం) ఉండే వాళ్లు వక్కలిగలు. జేడీఎస్ అధినేత, మాజీ ప్రధాని దేవెగౌడ, కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డీకే శివకుమార్ ఇదే సామాజిక వర్గానికి చెందిన వారు. పాత మైసూర్ ప్రాంతంలో 55 సీట్లలో గెలుపు ఓటములను ప్రభావితం చేయగలిగిన స్థాయిలో వీరి జనాభా ఉన్నది. దేవెగౌడ, ఆయన కుమారుడు కుమారస్వామి కర్ణాటక రాజకీయాల్లో కొంతకాలంగా కీలక భూమిక పోషించడానికి ఈ ప్రాంతంలో ఉన్న వక్కలిగల మద్దతే కారణం. లింగాయత్‌లను ప్రసన్నం చేసుకోవడానికి వేసిన ఎత్తుగడలనే వక్కలిగల విషయంలోనూ బీజేపీ వేసినప్పటికీ ఫలించలేదు. టిప్పు సుల్తాన్‌ను హతమార్చింది వక్కలిగ సామాజిక వర్గానికి చెందిన యూరిగౌడ, నంజెగౌడ లేననే కల్పిత వాదనను బీజేపీ తెరపైకి తెచ్చింది. చరిత్రలో అలాంటి ఉదంతమే లేదని వక్కలిగ మఠాధిపతులు, చరిత్రకారులు, పరిశోధకులు ఖండించారు. ఓల్డ్ మైసూర్ ప్రాంతంలో వక్కలిగలతో పాటు ముస్లింల జనాభా కూడా అధికం. వీరు జేడీఎస్‌కు మొదటి నుంచి బలమైన ఓటు బ్యాంక్‌గా ఉంటూ వచ్చారు.ఇక్కడ ప్రధానంగా జేడీఎస్, కాంగ్రెస్ మధ్యనే గట్టి పోటీ ఉండేది. వక్కలిగ సామాజికవర్గం ఓట్లు మొత్తంగా జేడీఎస్‌కు పడటం వల్లనే ఎన్నికల్లో తమకు పూర్తి మెజారిటీ రావటం లేదని భావించిన బీజేపీ, ఈసారి అలా జరగకుండా ఉండేందుకు పావులు కదిపింది. వారికి ఉన్న రిజర్వేషన్‌ను పెంచింది. అయినా కూడా వారు బీజేపీకి మద్దతివ్వలేదు. జేడీఎస్ వెంట కూడా వెళ్లలేదు. కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీ పాలనను ఓడించటం, ఆ పార్టీని గద్దె దించటమే లక్ష్యంగా వక్కలిగలు ఓటు వేశారు.ప్రజల మధ్య విద్వేషాలను సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్న బీజేపీ ఎత్తుగడలను ముస్లిం సమాజం కూడా ఈసారి విజ్ఞతతో ఆలోచించి తిప్పికొట్టింది. మైనారిటీ ఓట్లను జేడీఎస్, కాంగ్రెస్ చీలిస్తే, ఆ పార్టీల్లో ఎవరికీ ప్రయోజనం ఉండదని, తనకు లబ్ధి చేకూరుతుందని బీజేపీ భావించింది. దీనిని అర్థం చేసుకున్న ముస్లిం సమాజం తమ ఓట్లు చీలకుండా కాంగ్రెస్‌కే అండగా నిలిచి బీజేపీ పన్నాగాన్ని తిప్పికొట్టింది. జేడీఎస్ 23 మంది ముస్లిం అభ్యర్థులకు టికెట్టివ్వగా అందరూ ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ 15 మందికి టికెట్లివ్వగా 9మంది గెలుపొందారు.పచ్చ కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా క నిపించినట్టు.. బీజేపీ హిందుత్వం ఒక్కటే తమ కు ఓట్లు రాల్చే నినాదం అనుకుంటుంది. కానీ ప్రజలు ఎక్కడివారైనా మొదట ఆలోచించేది దైనందిన జీవితంలో ఎదుర్కొనే సమస్యలపైనే. కర్ణాటక ఎన్నికలు కూడా దీనినే నిరూపిస్తున్నాయి. స్థానిక అంశాలను పక్కనబెట్టి ఒక్క హిందుత్వ ఎజెండాతో వెళ్లి బీజేపీ బొక్కబోర్లా పడితే, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రచార అస్త్రంగా మలుచుకొని కాంగ్రెస్ విజయం సాధించింది.

# ఎంతమంది ఉసురు పోసుకుంటారు ?



రుచిక గిర్హోత్రా. గూగుల్ తల్లిని అడిగితే ఈమె గురించి అన్ని వివరాలు చెబుతుంది. అభం శుభం తెలియని 14 ఏళ్ల బాలిక. టెన్నిస్ నేర్చుకునేది. అప్పటి పోలీస్ అధికారి అయిన టెన్నిస్ అసోసియేషన్ నాయకుడి వేధింపులకు బలైంది. న్యాయం దొరకక, తన కారణంగా తమ్ముడు, మొత్తం కుటుంబం వేధింపులకు గురైన కారణంగా మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. అయితే సదరు పోలీస్ అధికారి మాత్రం డిజిపిగా పదోన్నతి పొందాడు. ఇదీ మన ఆడపిల్లలకు న్యాయం జరిగే తీరు. 'మాకు ప్రాణ హాని ఉంది. మేము నిత్యం వేధింపులకు గురవుతున్నాం'. ఈ ప్రకటన చేసింది వినేష్ ఫోగట్. దేశానికి పతకాల మీద పతకాలు సంపాదించి పెట్టిన, దేశం పరువు నిలబెట్టిన క్రీడాకారిణి. 'భారత కుస్తీ సమాఖ్య అధ్యక్షుడి మీద ఫిర్యాదు ఇచ్చిన వారితో సహా మా అందరి జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి. మా కుటుంబాలకు బెదిరింపులు వస్తున్నాయి'. ఈ మాటలు వినేష్ జనవరి 18వ తేదీన మొట్టమొదట జంతర్‌మంతర్ దగ్గర ధర్నా చేసిన రోజే చెప్పింది. 'నేను ప్రధానమంత్రిని కలిసినప్పుడు కూడా ఇంత వివరంగా కాకపోయినా...మేం వేధింపులను ఎదుర్కొం టున్నాం. మాకు సహాయం చేయండి...అని విన్నవించు కున్నాన'ని కూడా చెప్పింది. తిరిగి ఏప్రిల్ 25వ తేదీన, మే 18వ తేదీన పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెప్పింది. అయితే ఇవన్నీ ప్రభుత్వానికి ఎందుకు అర్థం కావడం లేదు. ఇప్పటికి ఐదు నెలలుగా వాళ్ళు ఆందోళన చేస్తున్నారు. ఈ మహిళా క్రీడాకారులు నిజంగానే జీవితం ప్రమాదంలో పడేంత తీవ్రమైన ఇబ్బందులు అనుభవిస్తున్నారా. అంటే గతంలో జరిగిన ఘటనలు నూటికి నూరు శాతం నిజమనే చెప్తున్నాయి. ఒకసారి గతంలో ఏం జరిగిందో చూద్దాం. రుచిక గిర్హోత్రా. గూగుల్ తల్లిని అడిగితే ఈమె గురించి అన్ని వివరాలు చెబుతుంది. అభం శుభం తెలియని 14 ఏళ్ల బాలిక. టెన్నిస్ నేర్చుకునేది. అప్పటి పోలీస్ అధికారి అయిన టెన్నిస్ అసోసియేషన్ నాయకుడి వేధింపులకు బలైంది. న్యాయం దొరకక, తన కారణంగా తమ్ముడు, మొత్తం కుటుంబం వేధింపులకు గురైన కారణంగా మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకుంది. అయితే సదరు పోలీస్ అధికారి మాత్రం డిజిపిగా పదోన్నతి పొందాడు. ఇదీ మన ఆడపిల్లలకు న్యాయం జరిగే తీరు. వివరాల్లోకి వెళ్తే...రుచిక టెన్నిస్ క్రీడాకారిణి. చండీగఢ్ లోని సేక్రెడ్ హార్ట్ గర్ల్స్ హైస్కూల్లో 10వ తరగతి చదివేది. తండ్రి యూకో బ్యాంక్ మేనేజర్. తల్లి చిన్నప్పుడే చని పోయింది. సోదరుడు అషు. స్నేహితు రాలు ఆరాధనతో కలిసి హర్యానా లాన్ టెన్నిస్ అసోసియేషన్‌లో టెన్నిస్ నేర్చు కునేది. ఇది ఎక్కడ ఉన్నదంటే, అప్పటి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న ఎస్‌పిఎస్ రాథోడ్ నివాస గృహం పక్కనే ఉండేది. అప్పట్లో ఇతగాడు హర్యానా లాన్ టెన్నిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పని చేసేవాడు. ఆ హోదాలోనే రుచిక ఇంటికి వెళ్లి ఆ అమ్మాయి తండ్రితో మాట్లాడాడు. ఇది జరిగింది 1990 ఆగస్టు 11వ తేదీన. 'అమ్మాయి బాగా పైకి వస్తుంది. నా ఇంటికి పంపించండి. కోచింగ్ ఇస్తాను' అని చెప్పి వచ్చాడు. 12వ తేదీన స్నేహితురాలు ఆరాధనతో కలిసి రుచిక రాథోడ్ ఆఫీస్‌కి వెళ్లి కలిసింది. ఆ ఇద్దరు అమ్మాయిల్ని చూసిన ఈ పెద్ద మనిషి టెన్నిస్ కోచ్‌ని తీసుకురమ్మని చెప్పి ఆరాధనను బయటకు పంపించాడు. ఆ అమ్మాయి బయటకు వెళ్లిందో లేదో ఒంటరిగా ఉన్న రుచికను గట్టిగా పట్టుకొని దగ్గరకు తీసుకొని చెప్పరాని విధంగా ప్రవర్తించసాగాడు రాథోడ్. ఏదో విధంగా అమ్మాయి అతన్ని బయటకు నెట్టేసి ఇవతలకు వచ్చింది. అయినా అతని ధోరణి మారలేదు. బయటికి వెళ్లిన ఆరాధన లోపలికి వచ్చి జరిగిందంతా చూసింది. జరిగిన విషయం ఆడపిల్లలు ఇంట్లో వాళ్లకి చెప్పలేదు. అందరు ఆడవాళ్లు, ఆడపిల్లల్లాగే భయపడ్డారేమో. ఆ తర్వాత రోజున మళ్లీ టెన్నిస్ నేర్చుకోవడానికి వెళ్లారు. ఆ పిల్లలిద్దరినీ తన ఆఫీసుకు పిలిపించాడు రాథోడ్. ఇక దీంతో వారిద్దరు ఇంట్లో వాళ్లకి చెప్పారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఏదో ఒకటి చేయాలని నిర్ధారణకు వచ్చారు. పైఅధికారుల దృష్టికి తీసుకురావాలను కున్నారు. ఆగస్టు 17 తేదీన హోం సెక్రటరీకి ఫిర్యాదు ఇచ్చారు. అధికారులు చర్యలు తీసుకుంటారని భ్రమపడతాం కదా. వారూ అలాగే అనుకున్నారు. అయితే కథ అక్కడితో ఆగలేదు. ముఖ్యమంత్రులు, హోంమంత్రులతో కలిసి నేరస్తుడ్ని రక్షించడానికి నాటకాలు మొదలెట్టారు. ఆ తర్వాత జరిగినదంతా తెలుసుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది. క్రైమ్ స్టోరీని తలపిస్తుం ది. న్యాయం జరగకపోగా రుచిక కుటుం బాన్ని, మద్దతునిచ్చిన స్నేహితురాలు ఆరాధన కుటుంబాన్ని సర్వనాశనం చేశారు. ఇదంతా అధికారంలో ఉన్న పెద్దల అండతోనే సాగింది. సెప్టెంబర్ 17వ తేదీన హోం సెక్రటరీకి ఫిర్యాదు ఇచ్చాక...హోం సెక్రటరీ ఆర.ఆర్. సింగ్ నివేదిక ఇచ్చారు. దాంట్లో స్పష్టంగా నేరం జరిగినట్లు చెబుతూ ఎఫ్ఐఆర్ తక్షణమే నమోదు చేయాలని సిఫార్సు చేశారు. ఆ కొద్ది కాలానికి ఆర్.ఆర్.సింగ్ స్థానంలో దుగ్గల్ హోం సెక్రటరీగా వచ్చాడు. సింగ్ ఇచ్చిన రిపోర్టు ఎక్కడ చెదలు పట్టిపోయిందో తెలియదు. నేరం చేసిన రాథోడ్ కి స్థానిక ఎమ్మెల్యేతో సహా అప్పటి ముఖ్యమంత్రి హుకుమ్ సింగ్, ఆ తరువాత వచ్చిన ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వాల అండదండలు దండిగానే ఉ న్నాయట.బాలిక కుటుంబానికి మాత్రం వేధింపులు తారాస్థాయికి చేరాయి. మొదట స్కూల్ ఫీజు ఎగ్గొట్టిందని ఆరోపించి ఆ పిల్లని స్కూలు నుంచి బహిష్కరించారు. ఫీజులు కట్టని 135 మంది మీద మాత్రం ఒంటి మీద ఈగ వాల లేదు. ఈ బహిష్కరణను అడ్డం పెట్టుకొని ఆ పిల్ల మీద నిందా ప్రచారం తారాస్థాయిలో చేశారు. ఆ తల్లి లేని పిల్ల ఒకవైపు మానసిక వేదనతో గది నాలుగు గోడల మధ్య మగ్గిపోయింది. రాథోడ్ చెప్పుచేతల్లో ఉన్న పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు తెల్ల చొక్కాల ముసుగులో ఆ కుటుంబం మీద ఒక కన్ను వేశారు. తండ్రి మీద, పది సంవత్సరాల తమ్ముడి మీద మర్డర్ కేసు, దొంగతనం కేసుతో సహా పెట్టని కేసులు అంటూ లేవు. కేసులు పెట్టి వేధించారు. పోలీస్ స్టేషన్లో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. సినిమాల్లో తప్ప మరెక్కడ చూడం ఇట్లాంటి చిత్రహింసలు. ఆ పిల్లాడు ఎట్లా బతికి బయటపడ్డాడో తెలియదు. మరో బాలిక ఆరాధన మీద పదికి పైగా కేసులు పెట్టారట. ఆమెను తండ్రి హర్యానా ప్రభుత్వంలో చీఫ్ ఇంజినీరుగా పనిచేసేవాడు. మచ్చలేని మనిషి. అటువంటి ఆయన మీద కేసులు మీద కేసులు పెట్టి చివరికి ఉద్యోగంలో నుంచి సస్పెండ్ చేయించారు. ఇవన్నీ చూసిన బాధితురాలు రుచిక మూడేళ్ల తర్వాత అంటే 1993 డిసెంబర్ 28న విషం తిని చనిపోయింది. అక్కడికి ఆ దుర్మార్గుడు కక్ష తీరలేదు. తండ్రి చేత బలవంతంగా తెల్ల కాగితాల మీద సంతకాలు పెట్టించుకుని గాని ఆ అమ్మాయి మృతదేహాన్ని తండ్రికి అప్పగించలేదు.ప్రభుత్వం ఈ కేసు ఫైలు మూసివేసింది. వేధింపులు తట్టుకోలేక కుటుంబం చండీగఢ్ నుంచి సిమ్లా దగ్గరకు పోయి మట్టి పని చేసుకుని బతికిందట. రాథోడ్ మాత్రం సంవత్సరం తర్వాత 1994లో అడిషనల్ డిజిపిగా పదోన్నతి పొందాడు. ఆ తర్వాత 1999లో ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వంలో డిజిపిగా పదోన్నతి పొందాడు. ఈ మొత్తం ఘటన మీద అప్పటి రాష్ట్ర స్థాయి బిజెపి నాయకుడు స్పందించాడట. అయితే కేంద్రంలో ఉన్నది వాజ్‌పేయి ప్రభుత్వమే కదా. వాజ్‌పేయి ప్రభుత్వానికి ఓం ప్రకాష్ చౌతాలా ప్రభుత్వం మద్దతు ఉంది కాబట్టి అన్ని రకాల మద్దతులు కలిపి ఒక ఆడపిల్లకి, ఒక భావి భారత క్రీడాకారిణికి అన్యాయం చేశారు. ఇదంతా పార్లమెంట్ వేదికగా కూడా చర్చ జరిగింది. అప్పుడు పార్లమెంటు సభ్యురాలుగా ఉన్న బృందాకరత్ కూడా రుచికకు న్యాయం జరగాలని పార్లమెంటును వేదికగా చేసుకుని పోరాడారు. ఇవన్నీ ఆనాటి ఇంగ్లీషు, హిందీ అన్ని పత్రికల్లోనూ ప్రముఖంగా ప్రచురించబడ్డాయి. చివరికి కేసు సిబిఐ చేతుల్లోకి వెళ్ళింది. కోర్టు దాకా వచ్చింది. నేరం జరిగిన 20 సంవత్సరాల తర్వాత 2010లో రాథోడ్ నేరం చేశాడని అంగీకరిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. ఏమైనప్పటికీ నేరస్తుడికి పదోన్నతి, బాధితురాలికి మరణం సంప్రాప్తించాయి. ఇదంతా చూశాక...బాధితులైన క్రీడాకారులు, వాళ్ళ కుటుంబాలు భయభ్రాంతులకు గురవుతున్నాయని అనడంలో ఏమైనా ఆశ్చర్యం ఉన్నదా. పుండు మీద కారం చల్లినట్లు 'వాళ్లు రోడ్డెక్కింది న్యాయం కోసం కాదు. రాజకీయాల కోసం' అన్న దుష్ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా చూసిన వాళ్లకి బుర్ర వేడెక్కిపోవాల్సిందే. ప్రస్తుతం కుస్తీ క్రీడాకారిణులు పోరాడుతున్నది ఒక అధికార మదగజంతో అన్నది దేశ ప్రజలందరికీ అర్థం కావాలి. దేశానికి పతకాలు సాధించి పెట్టి, దేశం పరువు నిలబెట్టిన ఆడపిల్లల్ని రక్షించుకోవడానికి ఈ దేశ ప్రజ ఏం చేస్తున్నది? ఇది మనందరి ముందు ఉన్న ప్రశ్న!

## వాడికి నేర్పు

వాడికి రెక్క లిచ్చావ్
చిట్టి పొట్ట కోసమో
బుజ్జి గూడు కోసమో..
ఎలాగూ ఎగురుతాడు

పర్వతపు శిఖరం దాకా ఎగరమనో
తనదైన జెండా ఒకటి
పాతేసుకోమనోజి
ఆ రెక్కలను ఎలాగూ నిమురుతావ్

దిశ అదొకటేనా
నిర్దేశించేది రెక్కలకు మాత్రమేనా..
కాలి గోళ్ళ కూ కాస్త నేర్పు..!

ఆడపిల్లల్ని తన్నుకుపోయి
గుచ్చి గుచ్చి గాయం చేసి
పొడిచి పొడిచి..ప్రాణం తీసేసేందుకా..
వాడికి గోళ్ళున్నది..?
కొమ్మలను కరుచుకునేందుకు కదా..!

నేర్పితే గీర్పితే..
కల్మషం లేకుండా కరగడం నేర్పు
అమానుషాలకు..ఆగడాలకు
ఆమడదూరముండేలా నేర్పు
తల్లిని చెలిని..అక్కను చెల్లిని
అక్కున చేర్చుకోవడం నేర్పు

ఆక్షేపణ..ఆరడి
కూల్చి..కాల్చే విధ్వంసమూ..
జీవనాలలోకి చొరబడటం కాదు..!

ఆద్యంతం..
ఆడబిడ్డలకు తోడుగా ఎగర నివ్వడం నేర్పు
!
వివక్ష లెరుగని
పిట్ట దొడ్డ మనసును
లోయలలో ఎగిరే..రెక్కల బలాన్ని
రహదారుల్లో సంచరించే..నిర్భీతిని
సుప్రీం
ఆడపిల్లల్లోకి ఒంపమని నేర్పు
అడ్డదిడ్డంగా ఎగిరితే
వాడి రెక్కలను తెగేసే అవకాశం
ఎప్పుడూ ఉందనే నేర్పు..!


– డా.దారల విజయ కుమారి

## సంపూర్ణం...!

దాహాలు అసంపూర్ణంగానే
ఆరంభమౌతాయి.
ఆలోచనల సంఘర్షణలోంచి
ఒక దారి తళుక్కున మెరుస్తుంది.

ఒక లక్ష్యం
నిద్రలేని క్షణాల్ని వేలాడదీస్తుంది.

జీవితం
ఒక్కో పాదముద్రను చెక్కుతూ
నిరాడంబరంగా
విజయానికో చిరునవ్వు
విసురుకుంటూ ముందుకు పోతుంది.



ప్రతి క్షణమూ తిరిగిరానిదే.


ఇక్కడ ఛేదించాల్సినవి
చేయాల్సినవి కొన్ని వుంటాయి.

అలా అలా సంతోషాల్ని
లిఖిస్తూ కాస్త ముందుకు జరగాలి.

అసంపూర్ణం నుంచి సంపూర్ణానికి
ఒక్కో అడుగు తొడుగుతూ
ఒక్కో మైలురాయి లో చిహ్నాల్ని
కొన్ని తీపి గురుతులు గా నిలిపి
సంపూర్ణ ప్రయాణం గా
ప్రయత్నాల్ని మలచుకోవడం లోనే వుంది.
జీవితపు గెలుపు రహస్యం.

– గవిడి శ్రీనివాస్

# పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంలో మార్పులు



న్యూఢల్లీ, మే 24, : నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనాన్ని ఈ నెల 28న ప్రధాని మోదీ ప్రారంభించడంపై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తం అయింది. దేశంలో అత్యున్నత రాజ్యాంగాధికారం ఉన్న రాష్ట్రపతిని వదిలేసి ప్రధానమంత్రి ప్రారంభించడం ఏంటని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక మార్పు చేసింది. ప్రధాని మోదీతో పాటు లోక్?సభ స్పీకర్ ఓం బిర్లా సైతం పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ విషయమై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన విడుదలైంది. నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రధాని మోదీ ప్రారంభించాలని మొదట నిశ్చయించారు. అయితే దీనిపై విపక్షాలు భగ్గుమన్నాయి. రాజ్యాంగం ప్రకారం.. అత్యున్నత అధికారం కలిగిన వ్యక్తి భారత రాష్ట్రపతని, రాష్ట్రపతి చేత నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించాలని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. రాష్ట్రపతి చేత కొత్త పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ ఔచిత్యానికి ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీకని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ సైతం ఈ అంశాన్ని లేవనెత్తారు. పార్లమెంట్ భవనాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తుండడంపై కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్లమెంట్ భవనాన్ని భారత రాష్ట్రపతి ప్రారంభించాలని, ప్రధానమంత్రి కాదని ఆయన అన్నారు. ఆదివారం తన ట్విట్టర్ ఖాతా ద్వారా రాహుల్ స్పందిస్తూ "నూతన పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి చేత ప్రారంభించబడాలి. ప్రధానమంత్రి కాదు" అని హిందీలో ట్వీట్ చేశారుఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సైతం స్పందిస్తూ "ప్రధానమంత్రి పార్లమెంటును ప్రారంభిండం ఏంటి? ఆయన శాసన సభకు కాదు కార్యనిర్వాహక వర్గానికి అధిపతి. రాజ్యంగం ప్రకారం.. మనకు అధికారాల విభజన స్పష్టంగా ఉంది. పార్లమెంట్?కు అధిపతులు లోక్?సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్. వారిచేత ప్రారంభించవచ్చు. పార్లమెంట్ నూతన భవనం ప్రజల సొమ్ముతో నిర్మించారు. ప్రధానమంత్రి తన స్నేహితుల డబ్బుతో నిర్మించినట్లు ఎందుకు ప్రవర్తిస్తున్నారు?" అని ట్వీట్ చేశారు.

# ఈ సారైనా కమల్ ఆశలు ఫలించేనా.?



చెన్నై, మే 24, :అపజయాలతో ఢీలాపడిన ఉళగనాయగన్ కమల్ హాసన్ ఇప్పుడు తాజా చిత్రం విక్రమ్ 2 ఘన విజయంతో క్లౌడ్ నైన్‌లో ఉన్నారు. ఫ్లాపులతో ఆర్థికంగా కుదేలైన కమల్‌ను ఒడ్డున పడేసింది విక్రమ్ 2. హీరోగా కమల్ హాసన్‌కు దేశవ్యాప్తంగా ముఖ్యంగా తమిళనాడులో పెద్ద ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. సిల్వర్ స్క్రీన్‌పై కమల్ నటనకును ప్రతీ ఒక్కరూ ఫిదా అవ్వాల్సిందే. విక్రమ్ టూ సక్సెస్ తర్వాత విక్రమ్ త్రీ కూడా సిద్ధమవుతోంది. అది కాకుండా ధనుష్‌తో ఒక చిత్రాన్ని కూడా కమల్ ప్లాన్ చేస్తున్నారు. శంకర్ దర్శకత్వంలో ఇండియన్ టూతో పాటు రజినీకాంత్‌తో మణిరత్నం రూపొందిస్తున్న దళపతి సీక్వెల్ కూడా పైప్‌లైన్‌లో ఉంది. సినిమాల వరంగా చూస్తే ప్రస్తుతానికి కమల్ వెరీ వెరీ బిజీ స్టార్ అనే చెప్పాలి. ఈ సినిమాలపై కమలే కాదు అభిమానులూ ఎన్నో హోప్స్ పెట్టుకున్నారు. వాస్తవానికి 2018లో వచ్చిన విశ్వరూపం 2 చిత్రం ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దాన్నుంచి కమల్ తేరుకోకముందే 2021లో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు ఓటర్లు ఆయనను, ఆయన పార్టీని పూర్తిగా తిరస్కరించారు. ఆ తర్వాత ఆయన అందుకున్న విజయం విక్రమ్ టూ. ఆ సినిమా సాధించిన విజయం కమల్‌లోనే కాదు, ఆయన అభిమానుల్లో కొత్త ఆశలు చిగురింపజేస్తోంది. 2024 పార్లమెంట్ ఎలక్షన్లలో కమల్ పార్టీ మక్కల్ నీతి మయ్యానికి పట్టం కట్టాలని వారు కోరుకుంటున్నారు. విక్రమ్ చిత్రం ఒక్క తమిళనాడులో 200 కోట్లు వసూలు చేసింది. బాహుబలి 2 కలెక్షన్లను విక్రమ్ అధిగమించింది. అంతర్జాతీయంగా ఆ సినిమా 450 కోట్లు రాబట్టింది. మరి ఈ సక్సెస్ స్టోరీ, రాబోయే సినిమాలు పొలిటికల్‌గా కమల్ హాసన్‌ను విజయతీరాలకు చేర్చుతాయా? విక్రమ్ టూపై కలెక్షన్ల వర్షం కురిపించినట్టు తమిళ ఓటర్లు కమల్ పార్టీని ఆదరిస్తారా? తమిళనాట ఈ విషయాలపై చర్చ జరుగుతోంది. తమిళనాడు రాజకీయ చరిత్ర గురించి తెలిసిన వాళ్లు మాత్రం బాక్సాఫీస్ విజయాలు పొలిటికల్ సక్సెస్‌కు దారి తీసే పరిణామాలు ప్రస్తుతం లేవని విశ్లేషిస్తున్నారు. అయితే పాపులారిటీ పరంగా సినీ నేపథ్యం కొంత ఎడ్జ్ ఇస్తుందని అంటున్నారు. సినీరంగానికి చెందిన కరుణానిధి, జయలలిత, ఎంజీ రామచంద్రన్ వంటి వారు రాజకీయాల్లోకి ప్రవేశించి ఘనవిజయాన్ని అందుకున్నారు. అనేకసార్లు సీఎం పదవి చేపట్టి తమిళనాడును పరిపాలించారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి. సిల్వర్ స్క్రీన్‌పై ఎంతో పేరున్న చిరంజీవి, పవన్ కల్యాణ్ వంటి వారికి ఎదురైన చేదు అనుభవాలను ప్రస్తావిస్తున్నారు. కమల్ సూపర్ స్టార్ అయితే కావచ్చు. కానీ తమిళనాడుకు సంబంధించి ఆయన తన విజన్ వెల్లడించకపోతే ప్రజలను ఆకట్టుకోవడం కష్టమనే మాటలు వినిపిస్తున్నాయి. ఎంతో ఆశతో తమిళనాడులో కమల్ హాసన్ 2018లో మక్కల్ నీతి మయ్యం పేరుతో పార్టీని స్థాపించారు. కాని రాజకీయంగా తమిళనాడులో అది ఏ మాత్రం ప్రభావం చూపలేదు. పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కమల్ పార్టీకి వచ్చిన ఓట్లు 3.6 శాతం మాత్రమే. 201లో జరిగిన తమిళనాడు ఎన్నికల్లో 2.6 శాతం, పుదుచ్చేరి ఎన్నికల్లో 1.89 శాతం ఓట్లు మాత్రమే సాధించింది. ఈ అపజయాలు కమల్ హాసన్‌ను బాగా కుంగదీశాయనే చెప్పాలి. రాజకీయ నాయకుడిగా కమల్ హాసన్ కొంత గందరగోళంలో ఉన్నారన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ద్రావిడ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండకపోతే తమిళనాడులో రాజకీయంగా నిలదొక్కుకోవడం కష్టమని తేల్చిచెప్తున్నారు. అదే సమయంలో సినిమాలు, రాజకీయాల మధ్య బ్యాలెన్స్ చేసుకోవడం అంత తేలికైన విషయం కాదని కూడా హెచ్చరిస్తున్నారు. పాలిటిక్స్‌ను పార్ట్ టైమ్ హాబీగా తీసుకుంటే తమిళ ఓటర్లు ఆదరించారని అంటున్నారు. ఒక వైపు సినిమాలు చేస్తూ సీరియస్ పొలిటిషియన్ అని చెప్తే నమ్మేందుకు ప్రస్తుత ఓటర్లు సిద్ధంగా లేరని విశ్లేషిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయంగా కమల్ హాసన్ ముందున్నవి రెండే ఆప్షన్లని తమిళ రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఒకటి పార్టీకి ప్యాకప్ చెప్పడం, రెండు పొత్తు కుదుర్చుకొని పార్లమెంట్ సభ్యుడిగా అడుగుపెట్టడం. అయితే పొత్తు కుదుర్చుకుంటే అది మక్కల్ నీతి మయ్యం పార్టీకి ముగింపే అవుతుందన్నదే మాటలు వినిపిస్తున్నాయి. తమిళనాట ప్రస్తుతమున్న ద్రవిడ పార్టీలు డీఎంకే, అన్నాడీఎంకేకు ప్రత్యామ్నాయమని చెప్పిన కమల్ ఇప్పుడు వాటితో పొత్తు పెట్టుకుంటే జనం ఆయనను నమ్మకపోవచ్చు. తాజా పరిణామాలు చూస్తుంటే పొత్తుకు సిద్ధమనే సంకేతాలు కమల్ నుంచి కనిపిస్తున్నాయి. ఈ మధ్య జరిగిన ఈరోడ్ ఉపఎన్నికలో ఆయన డీఎంకే కాంగ్రెస్ అభ్యర్థి ఇలంగోవన్‌కు మద్దతు ప్రకటించారు. అంతే కాదు విక్రమ్ సినిమా విజయోత్సవాల్లో డీఎంకే అధినేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి వేదికను పంచుకున్నారు. అన్నట్టు తమిళనాడులో విక్రమ్ సినిమా హక్కులను ఉదయనిధి స్టాలిన్ కొనుగోలు చేశారు. మరి ఈ పరిణామాలు కమల్‌కు ఏ మేరకు కలిసొస్తాయో చూడాలి. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన పార్టీ పోటీ చేస్తే తమిళనాడు ఓటర్లు ఎలా రిసీవ్ చేసుకుంటారో.

# ఐపీఎస్ కూతురు..ఐఏఎస్



నల్గోండ, మే 24, :యూపీఎస్సీ-2022 ఫలితాల్లో తెలుగు అభ్యర్థులు సత్తా చాటారు. అందులో నారాయణపేట జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు కూతురు ఉమా హారతి మూడో ర్యాంకు సాధించటం విశేషం. 2022 సంవత్సరానికి గానూ మొత్తం 933 మంది ఎంపిక కాగా.. అందులో మొదటి నాలుగు ర్యాంకులు అమ్మాయిలే కైవసం చేసుకున్నారు. యూపీకి చెందిన ఇషితా కిశోర్.. ఫస్ట్ ర్యాంకు సాధించగా.. బీహార్‌కు చెందిన గరిమ లోహియా రెండో ర్యాంకు, తెలంగాణకు చెందిన ఉమా హారతి నూకల మూడో ర్యాంకు, యూపీకి చెందిన స్మృతి మిశ్రా నాలుగో ర్యాంకులు సాధించారు. అయితే.. సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్ సీతారాంనగర్ కాలనీకి చెందిన ఉమాహారతికి.. ఈ విజయం ఆమెకు అంత ఈజీగా రాలేదు. ఇంట్లో ఐపీఎస్ నాన్న ఉన్నాడు.. ఇంకేంటీ.. సులువుగానే క్రాక్ చేసింది అనుకుంటే పొరపాటే. ఆమె కూడా చాలా కష్టపడి ఈ ర్యాంకును సాధించినట్టు చెప్పొకొచ్చారు. ఐఐటీ హైదరాబాద్‌లో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన ఉమా హారతి.. చిన్నప్పటి నుంచి తాను పెట్టుకున్న ఐఏఎస్ లక్ష్యాన్ని ఛేదించేందుకు.. ఎలాంటి జాబ్‌కు వెళ్లకుండా.. పూర్తి సమయాన్ని ప్రిపరేషన్‌కే కేటాయించారు. ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత.. మొదటి సంవత్సరం నుంచే యూపీఎస్సీ పరీక్షలను రాయటం మొదలు పెట్టారు ఉమా హారతి. ఇలా ప్రిపరేషన్‌కు సిద్ధమైనప్పుడే.. వచ్చే వరకు పోరాడాలని నిశ్చయించుకునే దిగారు. ఇలా ఏకంగా ఐదు సార్లు అటెంప్ట్ చేశారు. నాలుగు సార్లు ఫెయిల్ అవుతూ వచ్చి ఐదో సారికి ఆల్ ఇండియా థర్డ్ ర్యాంక్ కొట్టేశారు. అయితే.. ఈ క్రమంలో.. ఎలాంటి కుంగుబాటుకు లోనవకుండా.. పడిన ప్రతీసారి మరింత గట్టిగా పైకి లేచి ఇప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. అయితే.. దానికి కారణం తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఇచ్చిన సపోర్టేనని చెప్పుకొచ్చారు. కంటెంట్, నాలెడ్జ్ కోసం ఎన్నో బుక్స్, మెటీరియల్స్, కోచింగ్ సెంటర్స్ ఉన్నాయని.. కానీ ఎమోషనల్ సపోర్ట్ మాత్రం కేవలం ఫ్యామిలీ నుంచే దొరకుతుందన్నారు. తన ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తనకు సపోర్ట్ చేయటం వల్లే తాను ఈరోజు ఈ ర్యాంకు సాధించగలిగానని చెప్పుకొచ్చారు. తాను ప్రిపేర్ అయ్యే ఈ ఐదేళ్లల్లో.. ఇంకెన్ని రోజులు చదువుతావని ఒక్కసారి కూడా తన ఫ్యామిలీ అడగలేదని ఉమా హారతి పేర్కొన్నారు. అలా తాను ఫీలైన ప్రతీ సారి తన ఫ్యామిలీనే ధైర్యం చెప్పి.. ఎమోషన్ సపోర్ట్ ఇచ్చారని తెలిపారు. తన మీద తన కంటే.. తన కుటుంబానికే తన మీద నమ్మకమెక్కువగా ఉందని పేర్కొన్నారు. ఈ క్రమంలో తాను చాలా ఫెయిల్యూర్స్ చూశానని చెప్పుకొచ్చారు. సివిల్స్ క్రాక్ చేసిన తన ఫ్రెండ్స్ ఇన్‌పుట్స్ తీసుకుని.. ప్రిపేరయ్యానని తెలిపారు. రోజుకు ఎనిమిది నుంచి 10 గంటలు ఒ స్ట్రాటజీతో చదివినట్టు పేర్కొన్నారు. అయితే.. తాను పడిన కష్టానికి ర్యాంకు లిస్ట్‌లో తన పేరు ఉంటే చాలని అనుకున్నానని.. కానీ.. ఇలా మూడో ర్యాంకు వస్తుందని అనుకోలేదని చెప్పుకొచ్చారు. ఉమా హారతి తండ్రి నూకల వెంకటేశ్వర్లు ప్రస్తుతం నారాయణపేట ఎస్పీగా పనిచేస్తున్నారు. ఉమా హారతి 3 నుంచి 10 వ తరగతి వరకు హైదరాబాద్‌లోని భారతీయ విద్యా భవన్‌లో చదువుకోగా.. హైదరాబాద్ ఐఐటీలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ కోసం డిల్లీలో కోచింగ్ తీసుకున్నారు. అయితే.. ఐఆర్ఎస్‌లో ర్యాంకు రాగా అది వదులుకొని మరోమారు శిక్షణ తీసుకొని మూడో ర్యాంకు సాధించారు. కాగా.. ఉమాహారతే కాదు.. ఆమె తమ్ముడు సాయి వికాస్ కూడాఐఈఎస్ (ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్) లో అల్ ఇండియా 9 వ ర్యాంకు సాధించి ముంబయిలో ఈ నెల 22న ఉద్యోగంలో చేరారు. దీంతో ఆ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. అయితే.. తాను విద్యారంగం, మహిళా సాధికరత అంశాలపై సేవ చేయాలనుకుంటున్నట్టు ఉమా హారతి తెలిపారు. ఈ దఫా ఎంపిక కానీ అభ్యర్థులు.. ఏ మాత్రం కుంగిపోకుండా స్ట్రాటజీతో చదవాలని సూచించారు. వాళ్లకు పేరెంట్స్, ఫ్రెండ్స్ ఎమోషనల్ సపోర్ట్ ఇవ్వాలని.. అప్పుడే వాళ్లు సాధించగల్గుతారంటూ ఆల్ ఇండియా థర్డ్ ర్యాంకర్ ఉమా హారతి సూచించారు

# దోపిడీదారులపై పోరాడాలి : ప్రకాష్ కరత్

న్యూఢిల్లీ : గ్రామాల్లో దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ (హెచ్‌కెఎస్) భవన్‌లో పి.సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాస కార్యక్రమం ట్రస్ట్ డైరెక్టర్ బోర్డు సభ్యులు, ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ దావలే అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ సమస్యలకు పి. సుందరయ్య రచనలు, దాని సమకాలీన ఔచిత్యంపై సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బడా భూ యజమానులతోపాటు ధనిక దోపిడీదారులకు వ్యతిరేకంగా చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత కార్మికులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేసి ఉపాధి, వేతనాలు, జీవనోపాధి, లింగ వివక్ష, కుల వివక్ష తదితర గ్రామీణ రంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సుందరయ్యకు దేశ వ్యవసాయ సంబంధాలపై లోతైన అవగాహన ఉంది. 1964లో పార్టీ కార్యక్రమంలో వ్యవసాయ భాగం రూపొందించబడిందని, 1967లో కేంద్ర కమిటీ రైతు రంగంలో విధులను ఆమోదించిందని అన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని రెండు తీరప్రాంత గ్రామాల రైతుల స్థితిగతులను అధ్యయనం చేసే కరపత్రాన్ని సిద్ధం చేశారని అన్నారు. మార్క్సిస్టు దృక్పథంతో వ్యవసాయ సంబంధాలపై ఆయనకు లోతైన అవగాహన ఉందని అన్నారు. వ్యవసాయ రంగంలో చాలా ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులపై ఆయన అనేక నివేదికలు అందించారని తెలిపారు. ప్రతి ప్రాంత భౌగోళిక లక్షణాలను అర్థం చేసుకోవడానికి సుందరయ్య అనేక మ్యాప్‌లను కూడా సేకరించారని అన్నారు. నయా ఉదారవాద సంస్కరణలు, గుత్తాధిపత్యం ఫలితంగా సుందరయ్య కాలం నుండి గ్రామీణ పరిస్థితులు, వ్యవసాయ సంబంధాలు పెద్ద మార్పుకు గురయ్యాయని అన్నారు. ప్రస్తుతం పెద్ద రైతులకు, భూ యజమానులకు భూమిపై వచ్చే ఆదాయం ఒక్కటే కాదని, అనేక ఇతర ఆదాయ వనరులు ఉన్నాయని అన్నారు. చిన్న రైతులు, రైతు కూలీల్లో మార్పు వచ్చిందని, వ్యవసాయ కూలీల్లో అధిక శాతం వలస కార్మికులుగా మారారని పేర్కొన్నారు. నగరాల నిర్మాణ రంగంలో వారు విస్తృతంగా ఉపాధి పొందుతున్నారని, కానీ వారు గ్రామీణ బంధాలను పూర్తిగా వదులుకోలేదని అన్నారు. మారిన ఈ పరిస్థితులకు అనుగుణంగా గ్రామాల్లో ధనిక వర్గానికి వ్యతిరేకంగా కొత్త ఉద్యమాలు చేపట్టాలని కరత్ అన్నారు. ఎఐకెఎస్ అధ్యక్షుడు అశోక్ దావలే మాట్లాడుతూ ప్రస్తుత రైతు ఉద్యమానికి పి.సుందరయ్య దిక్సూచి అని అన్నారు. భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సుందరయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. పశ్చిమ బెంగాల్లో తెభాగ, కేరళలో పున్నప్రావాయలార్, నార్త్ మలబార్ ఉద్యమం, మహారాష్ట్రలో వర్లీ ఆదీవాసీ పోరాటం, త్రిపుర గణ ముక్తి పరిషత్ పోరాటం, అస్సాంలో సుర్మా వ్యాలీ ఉద్యమం జరిగాయన్నారు. ఈ పోరాటాలకు క్లైమాక్స్ గా తెలంగాణ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఆయన రచనలే గొప్ప వారసత్వమని అన్నారు. అందరూ వాటిని స్టడీ చేయాలని సూచించారు. నయా ఉదారవాద విధానాల అమలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రచనలు చదవాల్సిన అవసరముందన్నారు.

# రెండు లక్షల మంది ఉద్యోగాలు ఔట్..!

బెంగళూరు, మే 24, :ప్రపంచవ్యాప్తంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ.. ఐటీ రంగంలో సంక్షోభం తీవ్ర స్థాయికి చేరింది. ఆయా కంపెనీలు ఉద్యోగుల తొలగింపు ఆల్ టైం హైకి చేరింది. 2023, జనవరి ఒకటో తేదీ నుంచి మే 18వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా 696 కంపెనీలు.. రెండు లక్షల మంది ఉద్యోగులను ఇంటికి పంపించాయి. ఐటీ రంగం పుట్టినప్పటి నుంచి ఐదు నెలల్లో ఈ స్థాయిలో ఉద్యోగుల తొలగింపు అనేది జరగలేదని.. ఇది ఆల్ టైం హై అంటున్నారు నిపుణులు. ఐదు నెలల్లోనే ఈ స్థాయిలో ఊస్టింగ్స్ ఉంటే.. మిగిలిన ఏడు నెలల్లో ఇంకెన్ని లక్షల మంది ఉద్యోగం కోల్పోనున్నారు అనేది ఉద్యోగులను భయాందోళనలకు గురి చేస్తుంది. 2022 సంవత్సరం మొత్తం.. 12 నెలల్లో వెయ్యి 56 కంపెనీలు.. లక్షా 64 వేల మందిని ఐటీ ఉద్యోగులను తొలగించాయి. ఇది 12 నెలల రికార్డ్ అనుకుంటే.. అంతకు మించి.. ఏకంగా 2 లక్షల మంది ఉద్యోగులను.. కేవలం ఐదు నెల్లో.. 696 కంపెనీలు తీసివేయటం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. 2023లో ఉద్యోగులను ఇంటికి పంపించటంలో.. అమెజాన్, ట్విట్టర్, ఫేస్ బుక్, మైక్రోసాఫ్ట్,గూగుల్, అసెంచర్స్ వంటి బడా కంపెనీలు ఉండటం విశేషం. వీటితోపాటు డూంజో, షేర్ చాట్, రెబల్ ఫుడ్స్, భారత్ అగ్రీ, ఓలా వంటి కంపెనీలు సైతం తమ ఎంప్లాయిస్ సంఖ్యను భారీగా తగ్గించుకున్నాయి. యాపిల్ కంపెనీ ఒక్కటే ఇప్పటి వరకు ఉద్యోగులను తొలగించలేదని.. అయితే ఉద్యోగులకు ఇచ్చే బెనిఫిట్స్ తగ్గించినట్లు చెబుతున్నారు నిపుణులు. 2023 సంవత్సరం ఐటీ ఉద్యోగులకు గడ్డుకాలంగా చెబుతున్నారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి ఉద్యోగుల తొలగింపు సంఖ్య ఐదు లక్షల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ఇది ఐటీ రంగంలోనే ఆల్ టైం రికార్డ్ అని భావిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఒక కారణం అయితే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ ప్రభావం మరో కారణంగా అంచనా వేస్తున్నారు. ఐటీ కంపెనీల ఆదాయం తగ్గిపోవటంతోపాటు.. నగదు నిల్వలను పెంచుకునే ఆలోచన చేయటం వలనే ఈ తొలగింపులు అని స్పష్టం చేస్తున్నాయి ఆయా కంపెనీలు. చాలా ఐటీ కంపెనీలు లాభసాటి లేని ప్రాజెక్టులను మూసివేస్తున్నాయి. ఈ క్రమంలోనే వందల మంది ఒక్కసారిగా రోడ్డున పడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిస్థితి ఇలా ఉంటే.. ఇండియాపైనా ఈ ప్రభావం భారీగా ఉంది. ఇప్పటి వరకు ఇండియాలోని స్టార్టప్ కంపెనీలు 27 వేల మందిని తొలగించినట్లు అంచనా. పెద్ద కంపెనీల నుంచి 5 వేల మంది వరకు ఉద్యోగాలు కోల్పోయినట్లు చెబుతున్నారు నిపుణులు. మిగతా దేశాలతో పోల్చితే ఇండియా కొంచెం బెటర్ గా ఉన్నా.. రాబోయే రోజుల్లో తీవ్రత ఎంత అనేది స్పష్టంగా తెలుస్తుందంటున్నారు ఐటీ ఉద్యోగులు, నిపుణులు.

## గ్రామసభకు గైర్హాజరైన అధికారుల పై చర్యలు తీసుకోవాలి



ఆసిఫాబాద్ జిల్లా మే 24(ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభకు గైర్హాజరైన వివిధ శాఖల అధికారులపై చర్యలు తీసుకోవాలని బుధవారం పట్టణ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించబోయే గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు గైర్హాజురు కావడం చాలా దారుణమని పేర్కొన్నారు. గతంలో గ్రామసభకు అధికారులు గైర్హాజురావడం తో గ్రామసభ బహిష్కరించినప్పటికీ రెండవసారి గ్రామసభ నిర్వహించిన అధికారులు గ్రామ సభకు రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి ప్రజల కోసం నిర్వహించే గ్రామ సభకు వివిధ శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజల సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. గ్రామ సభకు గైర్హాజురైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ నిసార్, ఉబెద్ బీన్ యాహియా, ఎండి అహ్మద్, షబ్బీర్ , షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల్ జిల్లాలో ఈనెల 28న యాదవ శంఖారావం



ఆసిఫాబాద్ జిల్లా మే 24 (ప్రజాపాలన, ప్రతినిధి) : మంచిర్యాల్ జిల్లా కేంద్రంలోని ఎఫ్ సి ఏ ఫంక్షన్ హాల్ లో ఈనెల 28న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే యాదవ శంఖారావం కు రావాలని ఆ సంఘం ప్రతినిధులు బుధవారం జిల్లా కేంద్రంలోని అరిగెల నాగేశ్వర్ రావు నివాసంలో ఆయనను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి మంచిర్యాల్ జిల్లా అధ్యక్షుడు పెండ్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి యాదవులు అధిక సంఖ్యలో హాజరై శంఖారావమును జయప్రదం చేయాలని, ఈ సమావేశంలో యాదవుల ఐక్యత, అభివృద్ధి, రాజకీయ ప్రాధాన్యత ఒగ్గు పూజరుల, కళాకారుల, సమస్యల పైన చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశు సంరర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్,, హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా అరిగేల ను వారు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సంతోష్ యాదవ్, హాజీపూర్ మండల అధ్యక్షుడు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల పడిగాపులు



శంకరపట్నం మే 24 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం తాడికల్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని, వంకాయ గూడెం, కేశవపట్నం, కరీంపేటలలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. వారం రోజుల కిందటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి కుప్పలుగా పోసి, ఎప్పుడొస్తుందో అని తెలియని అకాల వర్షాలకు, రైతన్నలు మీకు బిక్కుమంటూ గడుపుతున్నారు. ఇటీవల జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రత తాళలేక రైతులు సొమ్మసిల్లు తున్నారు. ట్రాక్టర్ల కొరతతో ధాన్యాన్ని కాంటాలు వేయలేమని కొనుగోలు కేంద్రాల్లోని సిబ్బంది రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లోపాయకారి ఒప్పందాలతో కొనుగోళ్లు సరిగా నిర్వహించకుండా మిల్లర్లకు సహకరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కొందరు వడ్ల వ్యాపారం చేసే వ్యక్తుల వడ్లు కొనుగొల్లు జరిపి వ్యాపారస్థులకు సహకార సంఘం సిబ్బంది సహాయం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్నదాతను ఆదుకోవాలని కోరుతున్నారు.

# పేద రైతుల భూములు అసైన్డ్ భూముల పేరుతో ప్రభుత్వం లాక్కోవడం అన్యాయం : కోదండరాం



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ఎస్ సి, ఎస్ టి, బీసీ పేద రైతుల అసైన్డ్ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా లాక్కొంటున్నదని, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అన్ని పార్టీలు ఎండగట్టాలన్నారు తెలంగాణ జన సమితి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ కోదండరాం. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ భూ రక్షణ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సర్వే సత్యనారాయణ తో పాటు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ అనేక ఉద్యమాల ఫలితంగా భూమి పొందిన వారి నుండి రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా లాగేసుకోవడం అన్యాయం అన్నారు.భూమి అంటే ఆత్మ గౌరవం అని, ఆ భూమిని కోల్పోతే పేద రైతులు ఎలా బ్రతకాలి అని ప్రశ్నించారు అన్నారు. గతంలో భూ కబ్జా దారుల నుండి, నేడు ప్రభుత్వం నుండి తమ భూమిని కాపాడుకునే పరిస్థితి రావడం దయనీయం అన్నారు. కోర్టు తప్పు పట్టినా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదన్నారు. అభివృద్ధి పేరుతో అసైన్డ్ భూములను లాక్కోవడం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సంకేతమా అని ప్రభుత్వ పెద్దలు తెలుసుకోవాలన్నారు.గుంజుకున్న భూమి ఎంత, ఇచ్చిన పరిహారం ఎంత అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఊరురా తిరిగి ప్రభుత్వ పథకాలు ప్రచారం చేస్తామంటున్నారని, భూ భాదితులు కూడా ఊరురా తిరిగి తమ భూములను ఎలా కోల్పోయారో ప్రజలకు చెప్పాలని, వారికి అండగా తాము ఉంటామన్నారు.ఈ పోరాటం లో తాము కూడా భాదితుల వెంట ఉంటామన్నారు. సర్వే సత్యనారాయణ మాట్లాడుతూ భూ ఉద్యమం సఫలీకృతం కావాలని ఆకాంక్షించారు.నైజాం నుంచి ఇనామ్ ల ద్వారా భూమి పేదలు సంపాదించారని,ప్రభుత్వం అన్ని పార్టీ లను సంప్రదించి ముందుకు వెళ్ళాల్సింది పోయి ఇలా పేదల భూములు ఆక్రమించడం అన్యాయం అన్నారు. పేద రైతులంతా ఐకమత్యంగా పోరాడాలన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలా అసైన్డ్ ల్యాండ్ ల ఆక్రమణ జరగలేదన్నారు.ప్రభుత్వ సంస్థలు ఏవి కట్టాలన్నా ఈ అసైన్డ్ ల్యాండ్ లనే లాక్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి అరచేతిలో స్వర్గం చూపిస్తున్నాడన్నారు.తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని భూ బాదితులకు పిలుపునిచ్చారు.దళిత ద్రోహిగా ముఖ్యమంత్రి మారారన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకుడు కందికట్ల అశోక్, టి బి ఆర్ ఎస్ నాయకులు బుగ్గ మైసయ్య, రాపోలు రాములు, చింత స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు



మధిర, మే 24 ప్రజాపాలన ప్రతినిధి: మధిర రైతు వేదిక నందు బుధవారం వ్యవసాయ శాఖ , పోలీస్ శాఖ, వారి ఆధ్వర్యంలో మధిర, బోనకల్, ఎర్రుపాలెం విత్తన డీలర్లకు నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మధిర ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు ,సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులను అందించాలన్నారు.విక్రయించిన సరుకుకు సరియైన బిల్లులను ఇవ్వాలని సూచించారు.విక్రయాలపై వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారి నిఘా ఉంటుందని పేర్కొన్నారు.నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై తీవ్రతను బట్టి క్రిమినల్ కేసులతో పాటు పిడి యాక్ట్ నమోదు చేస్తామని చెప్పారు.విత్తనాలు , ఎరువులకు స్టాకులకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రహిస్తున్నట్లు గుర్తిస్తే పోలీస్ మరియు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ వారు దృవీకరించిన వ్యాపారులు వద్ద మాత్రమే నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులను కొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్సై స్వప్న , రూరల్ ఎస్సై శ్రీధర్ , బోనకల్ ఎస్సై కవిత, ఎర్రుపాలెం ఎస్సై సురేష్ , వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి , అనిల్ కుమార్ , ఏఈవోలు సింధుర్, వంశీకృష్ణ, నాగసాయి, బాలక్రిష్ణ మరియు డీలర్లు పాల్గొన్నారు.

## జూన్ 2 తేదీ నాటికి ఉచిత దుస్తులు పంపిణీ కి సిద్దం చేయాలి



జన్నారం, మే 25, ప్రజాపాలన: జూన్ రెండవ తేదీ నాటికి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఉచిత దుస్తులను పంపిణీ చేయడానికి సిద్ధం చేయాలని మంచిర్యాల జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎంపీపీఎస్ ఇంగ్లీష్ మీడియం పొనగల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం విద్యను అందజేసిందన్నారు. ఈ సందర్భంగా జూన్ రెండవ తేదీ నాటికి విద్యార్థులందరికీ ఉచిత యూనిఫామ్ ని అందజేయవలసిన అవసరాన్ని వారు వివరిస్తూ ఇప్పటివరకు ఎన్ని యూనిఫామ్స్ కుట్టడం జరిగిందని, ఇంకా ఎన్ని కుట్టాలో సరిగ్గా వివరాలు అందజేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కొలతలు ప్రకారం గుర్తించి అందించాలన్నారు. పోనకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఇచ్చినటువంటి సూచనాలు,సమాధానాలకి డిఈఒ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నడిమెట్ల విజయకుమార్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా విద్యాధికారి బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి మండలానికి వచ్చేసిన డీఈవో యాదయ్య ను, ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాముఖ కమలాకర్, సి ఆర్ పి లు దయాకర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి కి సన్మానం



జన్నారం, మే 25, ప్రజాపాలన: మండలంలోని పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని 10/ 10 జిపి సాధించినందుకు, మంచిర్యాల జిల్లా అఖిల భారత విశ్వకర్మ అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ శాలువాతో సన్మానించారు బుధవారం మండలంలోని కలమడుగు గ్రామానికి చెందిన జడ్పీ హైస్కూల్ శ్రీరాముల సంహిత 10//10 జి పి సాధించినందుకు మండల విశ్వకర్మ సంఘం తరపున అభినందించారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రైవేట్ పాఠశాలతో పోటీపడి ప్రభుత్వ పాఠశాల కలమడుగు చదువుతున్న విద్యార్థిని 10/10 జిపి రావడం హర్షనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో కేజీ టు పీజీ వరకు ఇంగ్లీష్ మీడియం ఉచిత విద్య అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పోటీపడి బోధించి నందున వారిని, అభినందించారు. ఈ కార్యక్రమంలో దేశరజి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు,జిల్లా నాయకులు ఇళ్లేందుల అశోక్, జిల్లా నాయకులు ఇల్లేశ్వరం సత్య0 ,కట్ట నాగరాజు, శ్రీరాముల సత్తయ్య, పాల్గొన్నారు.

## సురేష్, ఉమాను ఆశీర్వదించిన జైల్ డిఐజి డాక్టర్ శ్రీనివాస్ ..



తల్లాడ, మే 24 (ప్రజాపాలన న్యూస్): లినూతన దంపతులను వరంగల్ జైలు డిఐజి డాక్టర్ శ్రీనివాస్, ఖమ్మం జైల్ సూపర్ డెంట్ శ్రీధర్ ఆశీర్వదించారు. తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన గండు రాముడు కుమార్తె గండు ఉమా (జైలు వార్డెన్)తో ఏలూరుకు చెందిన కాటూరి సురేష్ (జైలు వార్డెన్)కు ఇటీవల వివాహం జరిగింది. బుధవారం అన్నారుగూడెం గ్రామంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో రిసెప్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఐజి, సూపర్ డెంట్ ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గండు రాముడు, కుటుంబ సభ్యులు, ఉన్నారు.

## టి .హెచ్ .ఆర్ .సేవా స్ఫూర్తి లో భారీగా యువకుల చేరికలు



మంచిర్యాల టౌన్, మే 24, ప్రజాపాలన: తెలంగాణ రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు టి హెచ్ ఆర్ సేవా స్ఫూర్తి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా నాగారం గ్రామం నుండి టి హెచ్ ఆర్ సేవా స్ఫూర్తి వ్యవస్థాపక అధ్యక్షులు రాళ్ల బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు చేరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ చేస్తున్న కార్యక్రమాలను గ్రహించి నాగారం గ్రామ యువకులు మేము కూడా సేవా కార్యక్రమంలో పాలు పంచుకుంటా మని ముందుకు రావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. టీ. హెచ్. ఆర్ సేవా స్ఫూర్తి ఇటువంటి యువకులను స్ఫూర్తి నింపడం ప్రతి గ్రామం నుండి యువకులు మేము కూడా సేవా అందిస్తామని ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్ష సమావేశం

బోనకల్ మే 24 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్ బుధవారం బోనకల్ మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా





సమావేశం నిర్వహించి అందరికీ అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్ని గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ,షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామపంచాయతీలలో "దశబ్ది ఉత్సవాలు" వేడుక జరపాలని, గుర్తించబడిన మ్యాజిక్ కమ్యూనిటీ సోక్ పిట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం,కార్మిక సమీకరణ, చెల్లింపు ఉత్పత్తి, వచ్చే వారం నుండి ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది వేతనదారులు తప్పనిసరిగా హాజరు కావాలనీ, నేటి నుండి అమృత్ సరోవర్ గ్రామపంచాయతీలలో ఎమ్ ఐ ట్యాంక్ పని ప్రారంభం ,కంపోస్ట్ ఎరువు ఉత్పత్తి మరియు కంపోస్ట్ షెడ్ యొక్క వినియోగం గురించి,ఉదయం గంటలో మాత్రమే డి ఎస్ ఆర్ పూర్తి చేయడం,పెండింగ్లో ఉన్న ఎన్ డబ్ల్యు ఎం చలాన్ల చెల్లింపు గురించి,అన్ని గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న , పూర్తయిన పనుల కోసం వర్క్ ఫైల్లు నేమ్ బోర్డ్ యొక్క అమరికను, వేతనార్థుల కోసం పని ప్రదేశాలలో ముందు జాగ్రత్త చర్యలు , ప్రథమ చికిత్స కిట్ నిర్వహణ,అన్ని ఇతర సాధారణ రెగ్యులర్ కార్యకలాపాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడిపూడి వేణుమాధవ్, ఎం పీ ఓ వ్యాకరణ సుబ్రహ్మణ్య శాస్త్రి, ఏపీవో కృష్ణకుమారి, అన్ని గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధి వినాయక స్వామి గుడి నందు మహా అన్నదానం



మధిర మే 24 ప్రజా పాలన ప్రతినిధి:మధిర మెయిన్ రోడ్ లో శ్రీ సిద్ధి వినాయక స్వామి గుడి నందు ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ బుధవారం అన్నదానం దాతలు జీవి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వినాయకుడి గుడి చైర్మన్ బాణాల శంకరాచారి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు, పూజారి రవిశర్మ, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పల కాపాడుకుటుంది

**బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును పంపిణీ చేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు**





బొనకల్, మే 24 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం లో దాసరి నాగయ్య ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించగా వారికి బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటం తో పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన 2,00,000/– లక్షల రూపాయల బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును వారి సతీమణి(నామిని) ఐన దాసరి స్వరూప కి వారి కుటుంబ సభ్యులకు మండల,స్తానిక ప్రజా ప్రతినిధులతో కలిసి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సైదా, తమ్మారపు బ్రహ్మయ్య,వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

## కళా ప్రదర్శనల ఊసేలేని దశాబ్ది ఉత్సవాలు.. సీఎం కప్పు పేరు మీద క్రీడలకు ప్రాధాన్యత ఉంది గాని కళారంగానికి లేదు

మధిర మే 24 ప్రజాపాలన ప్రతినిధి :కళాకారులు ప్రదర్శనలు ఊసే లేని దశాబ్ది ఉత్సవాలు సీఎం కప్పు పేరు మీద క్రీడలకు ప్రాధాన్యత ఉంది గాని కళాకారులకి లేదు.దశాబ్ది ఉత్సవాలలో సాంస్కృతిక కళారంగాలకు ఒక రోజు కేటాయించగా పోవటంతో తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతిక కళ కు ప్రాధాన్యం, పోషణ లేవని స్పష్టంగా అర్థమవుతోంది అని రంగస్థల కళాకారులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ఆవేదన ఉమ్మడి రాష్ట్రంలో కళకళలాడిన కళా రంగం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నీరు లేని బావి అయ్యింది. సినిమా, నాటక రంగాలకు ఇచ్చే నంది పురస్కారాల ఎక్కడికి పోయాయో మిలియన్ డాలర్ల ప్రశ్న.... కళకు ఆ రాష్ట్రం ఈ రాష్ట్రం రాష్ట్రమంటూ ఉండదు..భాష,సాహిత్యం రంగస్థలం కళ ప్రదర్శనలు, పాట, పద్యం, గేయం గద్యం ఇవన్నీ కూడా జాతి సంపదలు.... నిలువునా చీల్చిన చెరుకుగడ తియ్యగ ఉన్నట్టు.. కళ రంగం కూడా అంతే.. సీఎం కప్పు పేరు మీద క్రీడలకు ప్రాధాన్యత ఉంది గాని కళారంగానికి లేదు... ప్రభుత్వ పథకాల ప్రచారానికే సాంస్కృతిక రంగం అన్నట్టు ఉంది.. ప్రజలకు ఆనందాన్ని, స్ఫూర్తిని కలిగించేది కళాభిరుచిని పెంపొందించేది, సమాజంలో శాంతిని సమత భావనను నెలకొల్పేది లికళలి... అలసిపోయిన మనసుకు గాన, అభినయ, సంగీత,చిత్రలేఖన, సంగీత వాయిద్య కలలో ఎంతో ఉల్లాసాన్ని ఊరటనిస్తుంది కళ.. కళా ప్రదర్శనలు లేని ఉత్సవం లితోరణాలు కట్టని పెళ్లి లాంటిదిలి. ఇటువంటి ప్రతిష్టాత్మకమైన, ప్రత్యేకత కలిగిన సందర్భాలలో కూడా కళా సాంస్కృతిక రంగాల గురించి ప్రచారం కల్పించకపోతే ప్రభుత్వం పట్టించుకోకపోతే ఆ సమాజం లో కళ, కళతప్పుతుంది ఇప్పటివరకు చలనచిత్రాలకు కానీ నాటకాలకు కానీ నంది అవార్డు లేవు.. కళ రాజకీయాలకు చాలా బాగా ఉపయోగపడుతుంది అనేది తెలిసి కూడా కళకు విలువ స్థానం ఇవ్వక పోవటం నిజమైన కళ గురించి తెలియకపోవటమె.

## పిల్లలకి విజయవంతమైన జీవితం అంటే విద్య, వివాహం కాదు

**మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత**



మధిర మే 24 ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలో 22వార్డ్ స్థానిక ప్రభుత్వం ఆయుర్వేద వెల్నెస్ సెంటర్ నందు మహిళా శిశు వికలాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖ వారిచే జిల్లా బాలుర పరిరక్షణ విభాగం ఖమ్మం వారి ఆధ్వర్యంలో 22వ వార్డు కౌన్సిలర్ కట్ట గాంధీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అర్బన్ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఎన్నికను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజా రామ్మోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం పంతులు వంటి సంఘసంస్కర్తల కృషి ఫలితంగా ప్రజల్లో బాల్యవివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన పెరిగి బాల్యవివాహాలను నిషేధించడం, పునర్వివాహాలను ప్రోత్సహించడం జరిగింది. ఇప్పటికీ మారుమూల గ్రామాల్లో అక్కడక్కడా అడపాదడపా ఇలాంటి బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని కూడా జరగకుండా ఆశ వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి వారికి బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్టివ్ యూనిట్ ఇన్స్టిట్యూషనల్ కేర్ ఆఫీసర్,సిడిపిఓ శారద శాంతి , ఏ సి డి పి ఓ వీరభద్రమ్మ , సూపర్వైజర్ జ్యోతి గారు, అంగన్వాడి టీచర్లు నిర్మల, రాణి, వెంకట కుమారి,ఆయుష్ ఫామ్ అసిస్టెంట్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి నల్లమల గిరిప్రసాద్ ఆశయాలను కొనసాగిస్తాం

**బెజవాడ రవి సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు**





మధిర మే 24 ప్రజా పాలన ప్రతినిధి:సిపిఐ మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి నల్లమల గిరిప్రసాద్ స్వగ్రామం తొండలగోపారంలో 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ముందుగా గిరిప్రసాద్ స్థూపం వద్ద పార్టీ పాతాకాన్ని సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు బెజవాడ రవి ఆవిష్కరించారు. గిరి గారి స్థూపనికి సిపిఐ మండల కమిటీ సభ్యులు పంగా శేషగిరి పూలమాల వేసి నారు. గిరి ప్రసాద్ విగ్రహానికి మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు పూలమాల వేసి ఘననివాళులు అర్పించినరు. ఈసందర్భంగా బెజవాడ రవి మాట్లాడుతూమధిర ప్రాంతంలో పుట్టి ఎర్రజెండా చేతపట్టి తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన చివరి శ్వాస వరకూ సిపిఐ లోనే కొనసాగుతూ అనేక మందిని కమ్యూనిస్ట్ పార్టీ వైపు ఆకర్శించేలా చేసిన మహనీయుడని కొనిఆడారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మధిర మండల నాయకులు ఊట్ల కామేశ్వరరావు, జల్లా భ్రమ్మం, చెరుకూరి వెంకటేశ్వరరావు, మంగళగిరి రామానుజం, అప్పారావు, గోపి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మే తేది 24 ప్రజా పాలన ప్రతినిధి:ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామానికి చెందిన షేక్ రహీం మరణించడంతో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ఎంపీపీ కృపేష్ ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న షేక్ రహీం 2 లక్షల ప్రమాద బీమా చెక్కును వారి భార్య షేక్ గౌసియాకు వెలిమినేడు గ్రామంలో ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## అప్పారావు పార్థివదేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర మే 24 ప్రజా పాలన ప్రతినిధి:చిలుకూరు గ్రామ సర్పంచ్ నిడమనూరి సంధ్య రాణి కాంగ్రెస్ నాయకులు లినిడమనూరి వంశీకృష్ణ, తండ్రి లినిడమనూరి అప్పారావు బుధవారం తెల్లవారుజామున మృతి చెందినారు.... మధిర మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు చిలుకూరు గ్రామం వెళ్లి నిడమనురి అప్పారావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మదిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి కాంగ్రెస్ నాయకుడు లిదారా బాలరాజు, చిలువేరు బుచ్చిరామయ్య, పులిబండ్ల చిట్టిబాబు, మదార్ సాహెబ్, మువ్వా వెంకయ్య బాబు, జహంగీర్, బిట్రా ఉద్దంటయ్య, ఆవుల కిరణ్, బోల్లెద్దు రాజేంద్ర, సంపసాల రామకృష్ణ, అయిలూరి శ్రీనివాసరెడ్డి, పత్తేపరపు సంగయ్య, పగిడిపల్లి దేవిడ్, జమీల్ భాష, ఉట్ల రాంబాబులి మొదలగు వారు నివాళులర్పించారు.

## భరత్ నూతన డైరెక్టర్లు నియామకం

**శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డి, రమ్యారెడ్డి దంపతులు**



మధిర మే 24 ప్రజా పాలన ప్రతినిధి: మధిర పట్టణంలోని భరత్ టెక్నో స్కూల్ నూతన డైరెక్టర్లుగా కృష్ణారెడ్డి, రమ్యారెడ్డి మంగళవారం భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి సమక్షంలో బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనందరి సమిష్టి కృషితో సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సృష్టించే విధంగా మనమందరం భరత్ విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి, నాగరాజు,అజీమ్, త్రివేణి, రాజ్యలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం గ్రామంలో కంటి వెలుగు ప్రారంభం



మధిర మే 24 ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని మల్లారం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ మందడపు ఉపేంద్ర , ఉప సర్పంచ్ కరివేద దుర్గ భవాని ప్రారంభించారు ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ తో వచ్చి కంటి పరీక్షలు చేయించుకొని సూచన మేరకు కళ్ళజోళ్ళు ఉచితంగా తీసుకోగలరు అని గ్రామ ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలోకంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఆరోగ్య పర్యవేక్షకులు శరత్ బాబు, భాస్కరరావు, వార్డు మెంబర్లు, గ్రామ సెక్రెటరీ నిర్మల, ఆప్తాలమిక్ టెక్నీషియన్ పులిపాటి వినయ్, ఏఎన్ఎంలు సుజాత ఝాన్సీ, డీఈవోపుల్లయ్య, అంగన్వాడీ టీచర్ మందడపు నర్మద, ఆశా కార్యకర్తలు శారద, జమలమ్మ, నాగమణి,నాగలక్ష్మి, సీత పాల్గొన్నారు.


# డిప్యూటీ తాసిల్దార్ ను కలిసి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు



ఇబ్రహింపట్నం మే తేది 24 ప్రజాపాలన ప్రతినిధిఃమంతన్ గౌరెల్లి గ్రామంలో 16.3.2023 తేదీన భారీ వడగండ్ల వానతో దాదాపు 460 రేకుల ఇండ్లు , పశువుల షెడ్లు ధ్వంసం అయినా బాధితులకు తక్షణమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐఎం మంతన్ గౌరెల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో యాచారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, సిపిఎం మండల నాయకులు మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ తావు నాయక్ హాజరై మాట్లాడుతూ మంతన్ గౌరెల్లి గ్రామంలో 16.3.2023 తేదీన భారీ వడగండ్ల వాన కురిసి దాదాపు 460 రేకుల ఇండ్లు , పశువుల షెడ్లు పూర్తిగా ధ్వంసం అయిందని అన్నారు. ఇంట్లో ఉన్న బియ్యము, సరుకు లు, టీవీలు ఫ్రీజులు అనేక సమన్లు, ధ్వంసం అయిందని అన్నారు. ప్రతి ఇంటికి లక్షల రూపాయల్లో బాధితులు నష్టపోయినారని వారంతా మొత్తం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన నిరుపేదలు అని అన్నారు. రేకుల ఇండ్లు ధ్వంసం అయిన సందర్భంగా పరిశీలించడానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఆర్డిఓ , యాచారం మండల తాసిల్దార్ నష్టపోయిన బాధితులను కచ్చితంగా తక్షణమే ఆదుకుంటామని హామీ ఇచ్చారు కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయము అందలేదని అన్నారు. వర్షం కురిస్తే ఎక్కడ ఉండాలో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో బాధితులు ఉన్నారని అన్నారు. ఇప్పుడు వేసవి కాలం కాబట్టి ఎండలు ఎక్కువగా ఉండటంతో వడ దెబ్బలు తగిలి చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితి చీనిస్తుందని అన్నారు. అదేవిధంగా రాబోయేది వర్షాకాలం కాబట్టి కావున ప్రభుత్వము తక్షణమే నష్టపోయిన బాధితులకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితులను ,ప్రజలను చైతన్య పరిచి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్ ,జంగయ్య, సీనియర్ నాయకులు కర్నాటి పెద్దయ్య గౌడ్, దేవ్ జి, మేడిపల్లి నరసింహ, మదారి వెంకటేష్, నంద, మురళి,లిమంతన్ గౌరెల్లి గ్రామంలో 16.3.2023 తేదీన భారీ వడగండ్ల వానతో దాదాపు 460 రేకుల ఇండ్లు , పశువుల షెడ్లు ధ్వంసం అయినా బాధితులకు తక్షణమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఐఎం మంతన్ గౌరెల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో యాచారం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది అనంతరం డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అల్లంపల్లి నరసింహ, సిపిఎం మండల నాయకులు మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ తావు నాయక్ హాజరై మాట్లాడుతూ మంతన్ గౌరెల్లి గ్రామంలో 16.3.2023 తేదీన భారీ వడగండ్ల వాన కురిసి దాదాపు 460 రేకుల ఇండ్లు , పశువుల షెడ్లు పూర్తిగా ధ్వంసం అయిందని అన్నారు. మరియు ఇంట్లో ఉన్న బియ్యము, సరుకు లు, టీవీలు ఫ్రీజులు మరియు అనేక సమన్లు, ధ్వంసం అయిందని అన్నారు. ప్రతి ఇంటికి లక్షల రూపాయల్లో బాధితులు నష్టపోయినారని వారంతా మొత్తం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన నిరుపేదలు అని అన్నారు. రేకుల ఇండ్లు ధ్వంసం అయిన సందర్భంగా పరిశీలించడానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు ఇబ్రహీంపట్నం ఆర్డిఓ , యాచారం మండల తాసిల్దార్ నష్టపోయిన బాధితులను కచ్చితంగా తక్షణమే ఆదుకుంటామని హామీ ఇచ్చారు కానీ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయము అందలేదని అన్నారు. వర్షం కురిస్తే ఎక్కడ ఉండాలో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితిలో బాధితులు ఉన్నారని అన్నారు. ఇప్పుడు వేసవి కాలం కాబట్టి ఎండలు ఎక్కువగా ఉండటంతో వడ దెబ్బలు తగిలి చిన్నపిల్లల ఆరోగ్య పరిస్థితి చీనిస్తుందని అన్నారు. అదేవిధంగా రాబోయేది వర్షాకాలం కాబట్టి కావున ప్రభుత్వము తక్షణమే నష్టపోయిన బాధితులకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో బాధితులను ,ప్రజలను చైతన్య పరిచి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు చందు నాయక్ ,జంగయ్య, సీనియర్ నాయకులు కర్నాటి పెద్దయ్య గౌడ్, దేవ్ జి, మేడిపల్లి నరసింహ, మదారి వెంకటేష్, నంద, మురళి, బాధితులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అదరగొట్టిన 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్ లుక్




మాస్ మహారాజా రవితేజ హీరోగా యువదర్శకుడు వంశీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియన్ మూవీ టైగర్ నాగేశ్వరరావు. నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ మూవీని అభిషేక్ పిక్చర్స్ బ్యానర్ పై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తుండగా జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈ భారీ ప్రతిష్టాత్మక మూవీ యొక్క ఫస్ట్ లుక్ ని కొద్దిసేపటి క్రితం రాజమండ్రి హావ్ లాక్ బ్రిడ్జి మీద గ్రాండ్ గా విడుదల చేయగా తెలుగు సహా పలు ఇతర భాషల్లో పలువురు స్టార్ హీరోలు దీనిని డిజిటల్ గా రిలీజ్ చేయడం జరిగింది. ఇక తెలుగులో ఫస్ట్ లుక్ ని విక్టరీ వెంకటేష్ విడుదల చేయడంతో పాటు ఈ ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ లో విక్టరీ వెంకటేష్ వాయిస్ అదిరిపోయింది. 1970 ల కాలం నాటి టైగర్ జోన్ గా పేరుగాంచిన స్టువర్ట్ పురం గజదొంగ టైగర్ నాగేశ్వరరావు ఫస్ట్ లుక్ ఎంతో బాగుంది. కాగా ఈ పవర్ఫుల్ లుక్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. కాగా ఈ మూవీని అక్టోబర్ 20న పలు భాషల్లో గ్రాండ్ గా విడుదల కానుంది.

## పవన్ను స్టార్ను చేసిన మూవీ రీ రిలీజ్




టాలీవుడ్లో స్టార్ హీరోల సినిమాల రీ రిలీజ్లు కంటిన్యూ అవుతున్నాయి. ఇప్పటికే పవన్ కల్యాణ్ మహేశ్ బాబు ప్రభాస్ జూనియర్ ఎన్టీఆర్ రామ్ చరణ్ నందమూరి బాలకృష్ణలు నటించిన ఎన్నో సినిమాలు మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వీటికి ఫ్యాన్స్ నుంచి భారీ స్థాయిలో రెస్పాన్స్ రావడంతో రీ రిలీజ్లోనూ ఇవన్నీ రికార్డులు క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. రీ రిలీజ్ల ట్రెండ్ మొదలైన తర్వాత పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఖుషి' 'జల్సా' వంటి చిత్రాలు మరోసారి వెండితెరపై ఓ రేంజ్లో సందడి చేశాయి. వీటికి భారీ స్థాయిలో స్పందన దక్కింది. ముఖ్యంగా 'ఖుషి' మూవీ అత్యధిక కలెక్షన్లతో రికార్డులు క్రియేట్ చేసింది. ఇలా ఇప్పటికీ ఈ సినిమానే ఎక్కువ వసూళ్లను సాధించిన రీ రిలీజ్ మూవీగా కొనసాగుతోంది. ఇప్పటికే పలు చిత్రాలను రీ రిలీజ్ చేసిన పవన్ కల్యాణ్ అభిమానులు.. ఇప్పుడు అతడిని స్టార్గా మార్చేసిన 'తొలిప్రేమ' మూవీని కూడా మరోసారి తీసుకు రాబోతున్నారు. ఈ సినిమా విడుదలై 25 సంవత్సరాలు పూర్తవబోతున్న నేపథ్యంలో జూన్ 30వ తేదీని రీ రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ప్రకటనను అధికారికంగా వదిలారు. పవన్ కల్యాణ్ నటించిన 'తొలిప్రేమ' మూవీని జూన్ 30వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గ్రాండ్గా విడుదల చేయబోతున్నారు. ఇందుకోసం ఇప్పటికే ఈ సినిమా 4కె ప్రింట్ వర్క్ జరుగుతోంది. ఇది పూర్తైన వెంటనే ట్రైలర్ను రిలీజ్ చేయనున్నట్లు తెలిసింది. ఇక పవన్ను స్టార్గా మార్చిన ఈ సినిమా విడుదలను పండుగలా జరుపుకోవాలని ఫ్యాన్స్ ఏర్పాట్లను చేస్తోన్నారు.

ఇదిలా ఉండగా.. పవన్ కల్యాణ్ హీరోగా నటించిన 'తొలిప్రేమ' సినిమా 1998లో రిలీజ్ అయింది. కరుణాకరణ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. తెలుగు అమ్మాయి కీర్తి రెడ్డి హీరోయిన్గా నటించిన ఈ చిత్రానికి దేవా సంగీతాన్ని అందించారు. వాసుకి అలీ వేణు మాధవ్ రవి బాబు వంటి వాళ్లు కీలక పాత్రలు చేశారు. అప్పట్లో ఈ చిత్రం లవ్ స్టోరీ మూవీలకు ట్రెండ్ సెట్టర్గా నిలిచిన విషయం తెలిసిందే.

## "గేమ్ ఛేంజర్" షూట్ పై లేటెస్ట్ అప్డేట్.!





ప్రస్తుతం గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్ గా మావెరిక్ దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా సినిమా "గేమ్ ఛేంజర్" కోసం అందరికీ తెలిసిందే. మరి ఒక ప్లానింగ్ ప్రకారం అయితే దర్శకుడు శంకర్ సినిమా షూట్ చేస్తుండగా ఇప్పుడు ఇండియన్ 2 లో తాను బిజీగా ఉండనున్నారు. ఇక ఇప్పుడు చరణ్ సినిమాపై అయితే అప్డేట్ తెలుస్తుంది. మేకర్స్ ఈ సినిమా షూట్ ను ఈ జూన్ మొదటి వారం నుంచి స్టార్ట్ చేసి దాదాపు 10 రోజుల్లోపు షెడ్యూల్ లా ముగించనున్నారట. ఇక ఈ షెడ్యూల్ లో అయితే చరణ్ సహా వెర్సటైల్ నటుడు సముద్రఖని పై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నారట. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా నిర్మాత దిల్ రాజు తమ బ్యానర్ లో 50వ సినిమాగా అయితే బడ్జెట్ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు

## ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ ఫిక్స్..!



శ్రీరామ చంద్రుడిగా పాన్ ఇండియా రెబల్ స్టార్ నటించిన తాజా చిత్రం ఆది పురుష్. అయితే ఈ సినిమాలో సీతా దేవిగా కృతి సనన్ కనిపించబోతున్నారు. లక్ష్మణుడి పాత్రను సన్నీ సింగ్ హనుమంతుని పాత్రలో దేవదత్తా నాగే నటించారు. లంకేశుడి పాత్రలో బాలీవుడ్ హీరో సైఫ్ అలీఖాన్ కనిపించనున్నారు. అయితే ఈ సినిమాను జూన్ 16వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా త్రీడీలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓ అదిరిపోయే అప్ డేట్ వెలుగులోకి వచ్చింది. అదేంటంటే.. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ ను తెలుగు గడ్డపై నిర్వహించేందుకు చిత్రబృందం ఏర్పాట్లు చేస్తోంది. ఆధ్యాత్మిక క్షేత్రమైన హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీనివాసుడి కొలువైన తిరుపతిలో ఆది పురుష్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ ను నిర్వహించబోతున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన యువీ క్రియేషన్స్ తెలిపింది. అయితే జూన్ 6వ తేదీ సాయంత్రం భారీ ఎత్తున భక్తులు ప్రేక్షకులు అభిమానుల సమక్షంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే ప్రభాస్ ను పాన్ ఇండియా స్టార్ గా మార్చిన బాహుబలి సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు కూడా తిరుపతిలోనే జరిగిందట. మరోసారి ప్రభాస్ చిత్రానికి ఇక్కడే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తే బ్లాక్ బస్టర్ హిట్టుగా నిలుస్తుందని ఆయన అభిమానులు అనుకుంటున్నారు. ప్రభాస్ శ్రీరామ చంద్రుడిగా కనిపించిన ఈ సినిమాకు అజయ్ - అతుల్ సంగీతం అందించారు. అలాగే రామజోగయ్య శాస్త్రి పాటలు రాశారు. టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ అండ్ కృష్ణన్ కుమార్ దర్శకుడు ఓం రౌత్ ప్రసాద్ సుతార్ రెట్రోఫిల్స్ రాజేష్ నాయర్ తో కలిసి ప్రభాస్ హోమ్ బ్యానర్ లాంటి యూవీ క్రియేషన్స్ ఈ సినిమాను విడుదల చేస్తోంది. త్రీడీ ఐమాక్స్ ఫార్మాట్స్ లో ఈ చిత్రం విడుదల కాబోతుంది. తెలుగుతో పాటు హిందీ తమిళ కన్నడ మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే ఇప్పటి వరకు విడుదలైన సినిమా పోస్టర్లు పస్ట్ లుక్ గ్లింప్స్ వీడియో ట్రైలర్లు అందిరలోనూ ఆసక్తిని పెంచాయి. ముఖ్యంగా రామాయణ ఇతిహాసం కాబట్టి దేశ వ్యాప్తంగా ప్రజలంతా ఈ సినిమా చూసేందుకు వస్తారని చిత్రబృందం భావిస్తుంది. చూడాలి మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ప్రేక్షకులను అలరిస్తుందో.

## పుష్ప 2లో మరో క్రేజీ స్టార్?





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం పుష్ప2. పుష్పకి సీక్వెన్స్ గా ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ని త్వరగా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు చిత్ర బృందం ఏర్పాట్లు చేస్తోంది. పుష్ప మూవీకి మించేలా ఈ సినిమా ఉంటుందనే ప్రచారం ఇప్పటికే జరుగుతోంది. ఇటీవల విడుదల చేసిన గింప్ల్స అల్లు అర్జున్ లుక్ కూడా చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. ఈ సినిమా లో అల్లు అర్జున్ సరసన రష్మిక మందనా నటిస్తోంది. . ఫహద్ ఫాజిల్ మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కాగా ఈ మూవీ గురించి తాజాగా ఓ క్రేజ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇంతకీ ఆ వార్త ఏంటో తెలుసా? ఓ బాలీవుడ్ హీరో కూడా ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పుష్ప 2 లో ఓ అతిథి పాత్ర ఉందిని ఈ పాత్రలో హిందీ స్టార్ రణవీర్ సింగ్ కనిపించనున్నారని తెలుస్తోంది. ఈ పాత్ర సినిమాలో కీలకసమయంలో ఎంట్రీ ఇస్తుందని అంటున్నారు. బన్నీ పాత్రను పరిచయం చేస్తూ వచ్చే ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో రణవీర్ సింగ్ నటిస్తున్నాడని ప్రచారం జరుగుతోంది. ఆయన పాత్ర సినిమాలో చాలా ఇంట్రస్టింగ్ గా ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. నార్త్ జనాలను ఇప్పటికే పుష్ప మొదటి భాగం ఆకట్టుకుంది. రెండో భాగం కూడా ఆకట్టుకోవాలంటే అక్కడి నటులు ఎవరైనా ఉంటుందని ఆలోచించారట. అందుకే రణవీర్ ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. రణవీర్ ఓ సిన్సియర్ పోలీసు అధికారిగా కనిపిస్తారని తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటి వరకు అధికార ప్రకటన అయితే వెలువడలేదు. ఇదిలా ఉండగా పుష్ప2 తర్వాత పుష్ప3 కూడా వస్తుందని మరో ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు త్రీక్వెల్ స్క్రిప్ట్ను సుకుమార్ ఫ్రాంచైజీగా చేయాలనే ఉద్దేశ్యంతో పుష్పకు సిద్ధం చేసినట్లు ఆన్లైన్లో గాసిప్ చక్కర్లు కొడుతోంది. పుష్ప 3: ది రూల్ బిగిన్స్ అనే పేరు పెట్టారు అంటూ ప్రచారం జరుగుతోంది. నటుడు ఫహద్ ఫాసిల్ కూడా పుష్ప 3 ఉంటుందని గతంలో చెప్పడం గుర్తుండే ఉంటుంది.

## ధనుష్ కి సోదరుడిగా నటించనున్న టాలీవుడ్ యంగ్ హీరో?

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ తన 50వ చిత్రానికి దర్శకత్వం వహించనున్న సంగతి అందరికీ తెలిసిందే. దీనికి తాత్కాలికంగా %ణ%50 అని పేరు పెట్టారు. విష్ణు విశాల్ ఇందులో కథానాయకుడిగా నటిస్తారని అంతా భావిస్తున్నారు. ఈ చిత్రంలో ధనుష్ సోదరుడిగా టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ ఎంపికైనట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో విలక్షణ నటుడు ఎస్జే సూర్య కూడా కీలక పాత్రలో కనిపించనున్నాడని సమాచారం. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇప్పటికే ధనుష్ తదుపరి ప్రాజెక్ట్ కెప్టెన్ మిల్లర్లో కీలక పాత్రలో నటిస్తున్నారు. గ్యాంగ్స్టర్ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కాళిదాస్ మరియు దుషార విజయన్ లు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్ట్ను భారీ స్థాయిలో నిర్మిస్తోంది.






Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989